RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 2, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:12 వెల రూ. 6/-

## మల్లారెడ్డికి గ్రౌండ్ సెట్ అయినట్టేనా



అక్షరవిజేత,ఎడిటర్ అనిల్ కుమార్:

హైడ్రా గుబులు పుట్టిస్తోంది. ఆస్తులు కాపాడుకోవాలని తపన వెంటాడుతోంది. అందుకే మీ చెంత చేరిపోతానంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చేశారు మల్లారెడ్డి. కానీ హస్తం పార్టీనో చెప్పేసింది. నాలుగు రోజులు వెయిట్ చేశారు. మనవరాలి పెండ్లి ఆహ్వాన పత్రికతో అందరినీ బుట్టలో పడేశారు. కారు దిగేందుకు రెడీ అయ్యారు. గతంలోనే హస్తంకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు మల్లన్న ప్రయత్నించినా కుదరలేదు. ప్రస్తుత పరిస్థితులు మల్లన్నను కాంగ్రెస్‌కు దగ్గర చేసేలా కనిపిస్తున్నాయట.

-మిగతా 2లో

## సేఫ్ జోన్ కోసం.. విడుదల రజనీ పాట్లు



- జగన్‌కు పార్టీకి షాక్ ఇచ్చేందుకు రెడీ
- వైసీపీని వీడే ఆలోచనలో ఆ మాజీ మంత్రి.
- జంప్ అయిన నేతలతో లాబియింగ్..
- జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నాలు

-2లో



అయ్యా నేతలారా.. మీ రాక కోసం మేము వెయిటింగ్. మీకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మీరందరూ రండి.. ఒక్కరోజు మాతోపాటు కలిసి ఉండండి. మీకోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాం. మీరందరూ తికమక చెందకుండా.. మీకు బస ఏర్పాటు చేసిన గదుల వద్ద మీ చిత్రాలను ఉంచాం. ఇక రండి.. ఒక్కరోజు మాతోపాటు ఉండండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు. ఎవరిని ఉద్దేశించో తెలుసా.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత ఈటెలలనే.మూసీ పునరుజ్జీవం కోసం తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకున్న విషయం తెలిసిందే. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఇప్పటికే సర్వే బృందాలు సర్వే చేయగా, నిరంతరం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ముందడుగు వేస్తున్నారు.

అక్షరవిజేత,హైదరాబాద్ బ్యూరో:



## గులాబీ నేతలకు... రివర్స్ పంచ్...



మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ప్రభుత్వం తరఫున తప్పనిసరిగా డబుల్ బెడ్ రూములు అందజేస్తామని ఇటీవల సీఎం ప్రకటించారు. అంతేకాదు చాలావరకు మూసీ పరివాహక ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లను ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం కేటాయిస్తున్న డబుల్ బెడ్ రూమ్ గృహాలలోకి వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే మూసీ పునరుజ్జీవం పై బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. మూసీ నది పేరుతో అవినీతికి పాల్పడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ సైతం విమర్శించారు. మూసీ పునరుజ్జీవంలో వెనకడుగేసే ప్రసక్తే లేదని, పరివాహక ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రాత్రి 7 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు భారీ మార్కెట్ నిర్వహించేలా కూడా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని సీఎం అన్నారు. అంతేకాదు తాను మూసీ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, కేటీఆర్, హరీష్ పాల్గొనాలని, అప్పుడే స్థానిక ప్రజలను మూసీ అభివృద్ధిపై అడుగుదామంటూ సవాల్ విసిరారు.ఇలా మూసీ పునరుజ్జీవం కేంద్రంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య విమర్శల పర్వం సాగుతుండగా, మూసీ పరివాహ ప్రజల పేరుతో ఒక ప్రకటన విడుదలైంది.

-మిగతా 2లో






## తెలంగాణలో... మయోనైజ్ బ్యాన్

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న మయోనైజ్‌ను రాష్ట్రంలో నిషేధిస్తూ తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేయనున్నారు.రాష్ట్రంలో పలు హెూటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ ఎంక్వైరీలను చేయాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నూతనంగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని దామోదర రాజనర్సింహా ఆదేశించారు.కల్తీ ఆహారపదార్థాల్ని తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

అక్షరవిజేత,హైదరాబాద్

-మిగతా 2లో



వైఎస్ కుటుంబకథా ఆస్తుల చిత్రంలో రోజుకో విచిత్రం వెలుగుచూస్తోంది. ఇదో డైలీ సీరియల్ లా మారింది. ఎవరి వెర్షన్ వారిదే అన్నట్లుగా సీన్ టూ సీన్ నడుస్తోంది. ఎవరి యాంగిల్‌లో చూస్తే వారిదే కరెక్ట్ అనిపించేలా హైడ్రామా రక్తి కడుతోంది. ఇది కచ్చితంగా కుటుంబ వ్యవహారమే అని అనుకోవడానికి వీలు లేకుండా బహిరంగ లేఖలు రిలీజ్ చేసుకోవడం పొలిటికల్‌గా ఆసక్తికరంగా మారింది.

అక్షరవిజేత,విజయవాడ బ్యూరో:

## కుటుంబకథా చిత్రంలో.. క్లైమాక్స్ ఏంటి



జగన్-షర్మిల ఆస్తి పంపకాల కథ క్లైమాక్స్‌కు చేరుతుందా..

- వైఎస్ కుటుంబకథా ఆస్తుల చిత్రంలో రోజుకో విచిత్రం
- ఎవరి వెర్షన్ వారిదే అన్నట్లుగా సీన్ టూ సీన్
- విజయమ్మ రంగంలోకి దిగాల్సిందే..

-2లో

## రోజురోజుకి పెరుగుతున్న బంగారం ధరలు



- 24 క్యారెట్ల బంగారం ధర రూ. 81,340గా ఉంది

అక్షరవిజేత,హైదరాబాద్ :

బంగారం ధరలు రోజురోజుకి పెరుగుతూనే ఉంటాయి. ఒకసారి ధరలు పెరుగుతే మరోసారి తగ్గుతాయి. దీపావళి పండుగ సందర్భంగా కూడా బంగారం ధరలు పెరిగాయి. దీంతో ఇది గోల్డ్ లవర్స్‌కి బిగ్ షాక్ అని చెప్పవచ్చు. పండుగవేళా ఎవరైనా బంగారం కొనుగోలు చేయాలనుకుంటారు. కానీ , ధరలు పెరుగుతే కొనడానికి వెనకడుతారు. మూడు రోజుల్లో

-మిగతా 2లో

# గులాబీ నేతలకు..రివర్స్ పంచ్..

అయ్యా కేసీఆర్, కేటీఆర్, ఈటెల రాజేందర్ గార్లూ.. ఒక్కరోజు మాతో కలిసి మూసీ ఒడ్డున ఉండి చూడండి.. మా బాధలు మీకు తెలుస్తాయి.. మీ కోసం ప్రత్యేక బస కూడా ఏర్పాటు చేశాం..అంటూ మూసారాంబాగ్ మూసీ పరివాహక ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. ఇక్కడి కంపు మీకు తెలుస్తుంది. మీరు వచ్చేందుకు సిద్దమే కదా అంటూ అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్కడి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు. వీరి కోసం చేసిన బస ఏర్పాట్ల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఆ వీడియోలో ఓమంచం,ఒక బబుల్, అక్కడే బాత్ రూమ్స్, ఇలా ఏర్పాట్లు చేసినట్లుగా ఉంది.మాకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయిస్తే స్వచ్ఛందంగా ఇక్కడ ఇళ్లను ఖాళీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని,అలాంటప్పుడు దీనిపై రాజకీయం ఎందుకంటూ వారు ప్రశ్నించడం గమనార్హం. మరి మూసీ పరి వాహక ప్రజల పిలుపుకు కేసిఆర్, కేటీఆర్, ఈటెల రాజేందర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# మల్లారెడ్డికి గ్రౌండ్ సెట్ అయినట్టేనా

మల్లారెడ్డి మనవరాలి పెళ్లికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లడం చూస్తుంటే అంతా సెట్ అయిందని..జాయినింగే ఆలస్యమన్న చర్చ జరుగుతోంది. అంతేకాదు మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు పెళ్లిలో సీఎం రేవంత్ చేసిన హడావుడి, కుటుంబ సభ్యుల నుంచి మొదలు చిన్న పిల్లల వరకు రేవంత్ కాళ్లు మొక్కించి ఆశీర్వాదం ఇప్పించడం చూస్తోంటే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఏదో తేడా కొడుతుందన్న టాక్ వినిపిస్తోంది. లేటెస్ట్ డెవలప్‌మెంట్ చూస్తుంటే మల్లారెడ్డి బిఆర్ఎస్ ను వీడబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఆయనతో పాటు ఆయన అల్లుడు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా మామతో పాటు కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు టాక్. బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైన కొత్తలోనే మల్లారెడ్డి అల్లుడితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నించినా సీఎం రేవంత్ రెడ్డి అంత సుముఖత చూపలేదని తెలుస్తోందిచేసేదేం లేక ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ వస్తున్నారట మామా అల్లుళ్లు. ఇంతలో హైడ్రా ప్రభావంతో మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి విద్యా సంస్థలు ఇబ్బందులు వచ్చిపడ్డాయి. ఈ క్రమంలో మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతిపాదనను సీఎం రేవంత్ ముందుంచారట మల్లారెడ్డి. ఇందుకు తన మనవరాలి పెళ్లికి ఆహ్వానించే సందర్భాన్ని వాడుకున్నారట.మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు పెళ్లి కార్డు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లినప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరే అంశాన్ని లేవనెత్తారట మామా అల్లుళ్లు. అందుకు సీఎం కూడా ఓకే చెప్పారని టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఆదివారం శంషాబాద్‌లో జరిగిన మల్లారెడ్డి మనవరాలి పెళ్లికి సీఎం రేవంత్ హాజరయ్యారని చెబుతున్నారు.అంతేకాదు పెళ్లి వేడుకలో రేవంత్ రెడ్డి బాగా సందడి చేశారు. మల్లారెడ్డి దగ్గరుండి తమ కుటుంబ సభ్యులను రేవంత్‌కు పరిచయం చేశారు. అంతే కాదు టీనేజర్స్ నుంచి మొదలు చిన్న పిల్లల వరకు అందరితో సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కించి ఆశీర్వాదం ఇప్పించారు మల్లారెడ్డి. పేరు పేరునా ఫ్యామిలీ మెంబర్స్ అందరితో సీఎం ఫోటోలకు పోజులిచ్చారు.ఇదంతా చూస్తోంటే పెళ్లి ఆహ్వాన రాయభారం వర్క్ అవుట్ అయినట్టేనన్న చర్చ మొదలైంది. అందుకు అనుగుణంగానే సీఎం రేవంత్ రెడ్డి కూడా మల్లారెడ్డి మనవరాలి పెళ్లికి రావడంతో అంతా సెట్ అయిందని చెబుతున్నారు. ఏ క్షణంలోనైనా మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందంటున్నారు.త్వరలోనే జిఎచ్ఎంసి ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలం పెంచుకోవడం కోసం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. గత కొన్ని రోజులుగా మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డిలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారట. పది రోజుల కింద గ్రేటర్ ఎమ్మెల్యేల సమావేశానికి స్వయంగా కేటీఆర్ ఫోన్ చేసినా మామా అల్లుళ్లు పెళ్లి పనుల పేరుతో డుమ్మా కొట్టారని తెలుస్తోంది. ఇదంతా చూస్తుంటే ఏదో తేడా కొడుతుందని బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## రోజురోజుకి పెరుగుతున్న బంగారం ధరలు

చూస్తే 22 క్యారెట్ల బంగారంపై రూ. 1400, 24 క్యారెట్ల బంగారంపై రూ. 1530 మేరకు పెరిగింది. ఇక ఈరోజు కూడా అంటే శక్రవారం కూడా మరోసారి బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయ్. కాగా, ఈరోజు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు చూస్తే...

**న్యూఢిల్లీ**
22 క్యారెట్ల బంగారం ధర రూ. 74,710గా ఉంది.
24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 81,490గా ఉంది.
ముంబయి
22 క్యారెట్ల బంగారం ధర రూ. 74,560గా ఉంది.
24 క్యారెట్ల బంగారం ధర రూ. 81,340గా ఉంది.
చెన్నై
22 క్యారెట్ల బంగారం ధర రూ. 74,560
24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 81,340
కోల్‌కతా
22 క్యారెట్ల బంగారం ధర రూ. 74,560గా ఉంది.
24 క్యారెట్ల బంగారం ధర రూ. 81,340గా ఉంది.
తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు చూస్తే..
హైదరాబాద్
22 క్యారెట్ల బంగారం ధర రూ. 74,560గా ఉంది.
24 క్యారెట్ల బంగారం ధర రూ. 81,340గా ఉంది.
విజయవాడ
22 క్యారెట్ల బంగారం ధర రూ. 74,560గా ఉంది.
24 క్యారెట్ల బంగారం ధర రూ. 81,340గా ఉంది.

# తెలంగాణలో... మయోనైజ్ బ్యాన్




సాధారణంగా ఈ మయోనైజ్‌ను ఎక్కువగా మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటున్నారని, చాలా చోట్ల దీనిలో కల్తీ జరుగుతోందని ఆయన వివరించారు. గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనె, ఉప్పుతో తయారు చేస్తారని, ఇది ఉడికించని పదార్థం కావడం వలన హానికర బ్యాక్టీరియా త్వరగా అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు.హైదరాబాద్ బంజారాహిల్స్ నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం జరిగిన సంతలో 'దిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన నాన్‌వెజ్మోమోస్, వాటితో పాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం అనే మహిళ, ఆమె పిల్లలు రుమ్హా, రఫియాలు తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ విరోచనాలు, వాంతులు అయ్యాయి. పిల్లలిద్దరినీ హాస్పిటల్లో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది. రేష్మబేగం (31) ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించింది. గతంలో అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హొటల్‌లో నాసిరకమైన మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల హాస్పిటల్ పాలయ్యారు. ఈ కేసులో పోలీసులు ఇవాళ మోమోస్ విక్రయించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఇటీవల జరిగిన ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ హొటళ్లు తీరు మారట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ మేరకు ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది.ఓ మహిళ మోమోస్ తిని మరణించిందంటే బయట భోజనం ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది. మృతి చెందిన మహిళతో పాటు అదే దుకాణంలో మోమోస్ కొని తిన్న మరో 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మృతి చెందిన మహిళతో పాటు ఆమె ఇద్దరు కుమార్తెలు కూడా మోమోస్ తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మోమోస్ విక్రయదారుడిని అదుపులోకి తీసుకున్నారు. సరే, ఇప్పుడు మోమోస్ ఒకరిని ఎలా చంపగలవు అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ రోజు ఈ వార్తలో దీని గురించి వివరంగా తెలుసుకుందాం. మోమోస్‌ను తయారు చేయడానికి శుభ్రమైన, మంచి పదార్థాలను ఉపయోగించకపోతే ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం పెరుగుతుంది. ఇది కాకుండా, కలుషితమైన నీరు, కుళ్ళిన మాంసం లేదా చెడిపోయిన కూరగాయలను మోమోస్ తయారీలో ఉపయోగించినట్లయితే, వినియోగదారుడు సెప్టిక్ షాక్‌కు గురవుతారు. ఈ పరిస్థితిలో సాల్మోనెల్లా లేదా ఇ.కోలి బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ప్రాణాంతకం కావచ్చు.మోమోస్ తయారీలో సరైన పదార్థాలను ఉపయోగించినప్పటికీ, సరిగ్గా ఉడికించకపోయినా, అది ప్రాణాంతకంగా మారవచ్చు. నిజానికి, సాధారణంగా మోమోస్‌లో నింపడానికి ఉపయోగించే పచ్చి లేదా తక్కువగా ఉడికించిన మాంసం ఆరోగ్యానికి ప్రమాదకరం. అటువంటి పరిస్థితిలో, మోమోస్ సరిగ్గా ఉడకకపోతే, వాటిని తినే వ్యక్తి గ్యాస్ట్రోఎంటెరిటిస్ బారిన పడతాడు. దీని కారణంగా, శరీరంలో ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందుతుంది. రోగి వాంతులు, విరేచనాలు, తీవ్రమైన నొప్పితో బాధపడవచ్చు. సకాలంలో చికిత్స అందకపోతే, మోమోస్ తినే వ్యక్తి చనిపోవచ్చు. ఇది కాకుండా, మోమోస్ తయారీలో ఉపయోగించే మసాలా దినుసులు కల్తీ అయితే, అది మోమోస్ తినే వ్యక్తి మరణానికి కూడా దారి తీస్తుంది. అతను చనిపోకపోయినా, అతను తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు.

# కుటుంబకథా చిత్రంలో క్లైమాక్స్ ఏంటీ

చివరకు జగన్, షర్మిల తల్లి విజయమ్మ కూడా లేఖ ద్వారా తన వెర్షన్ వెల్లడించారు. తన కూతురి వైపే మొగ్గు చూపారు. జగన్-షర్మిల ఆస్తి పంపకాల మ్యాటర్ కథ క్లైమాక్స్‌కు చేరుతుందా.. అంటే ముమ్మాటికీ కాదన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే ఇందులో ట్విస్టులు మామూలుగా లేవు. ఒకరిని మించి మరొకరు కౌంటర్లు విసురుకుంటున్నారు. ఆస్తిలో ఇవ్వాల్సినవి ఎప్పుడో ఇచ్చేశానని జగన్ అంటుంటే.. వైఎస్సార్ చెప్పినట్లు ఎక్కడ ఇచ్చారన్నది షర్మిల లా పాయింట్. అంతే అక్కడి నుంచి కథ ముందుకు అస్సలు సాగడం లేదు. మధ్యలో లేఖలతో డైలాగ్ వార్ లు కూడా నడుస్తున్నాయి. సొంతంగా సంపాదించుకున్నది ఎందుకివ్వాలి, ఎందుకు ఇవ్వకూడదు అన్న లా పాయింట్ల చుట్టూ పంపకాల వ్యవహారం హాట్ డిబేట్‌గా మారిపోయింది. ఇక లాభం లేదు విజయమ్మ రంగంలోకి దిగాల్సిందే.. ఇద్దరు బిడ్డల మధ్య ఆస్తి తగాదా తెంపాల్సిందే అని వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న వారంతగా ఒక్కొక్కరుగా బయటికొచ్చి ఇప్పటికే మాట్లాడారు. దీంతో ఫైనల్ గా విజయమ్మ తెరపైకి వచ్చారు. ఇద్దరు బిడ్డల ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్ పెడుదామని లేఖ ద్వారా ప్రయత్నమైతే చేశారు గానీ అది మరింత అగ్గి రాజుకునేలా మారిపోయింది. ఇంతకీ విజయమ్మ ఏమన్నారంటే.. జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే చాలా బాధేస్తోందని, జరగకూడనివన్నీ తన కళ్ల ముందే జరిగిపోతున్నాయన్నారు. వైఎస్ కుటుంబాన్ని ఆదరించే వారు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని, అబద్ధాల పరంపర కంటిన్యూ కాకూడదని, ఈ ఘటనలు తన పిల్లలిద్దరికే కాదు.. రాష్ట్రానికీ మంచిది కాదంటూ లేఖ ద్వారా వివరించే ప్రయత్నం చేసుకొచ్చారు.వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాట్లాడుతున్నది.. వాళ్లు ప్రేమించే వైఎస్ఆర్ గురించేనని మరిచారని, తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అనే స్పృహ లేకుండా.. ఎన్నో అసత్యాలు చెప్పారన్నారు. వైఎస్ బతికి ఉండగానే ఆస్తులు పంచేశారని అన్నారని, అది అవాస్తవమని చెప్పారు విజయమ్మ. విజయసాయి రెడ్డి ఆడిటర్‌గా ఉన్నారు కాబట్టి ఆయనకు అన్నీ తెలుసని కూడా చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి ఈ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారని, అయినా.. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధ కలిగించిందన్నారు. ఫైనల్ గా విజయమ్మ తేల్చిన విషయం ఏంటంటే.. రాజశేఖర్ రెడ్డి మాట ప్రకారం.. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానమని, ఇదే నిజమన్నారు. అంతే కాదు.. ఆస్తులు వృద్ధిలోకి తేవడంలో జగన్ కష్టం ఉందని, కానీ అన్ని ఆస్తులూ కుటుంబ ఆస్తులే అన్నది కూడా నిజమన్నారు. ఫైనల్ గా షర్మిల పాలిటిక్స్‌లో జగన్ చెప్పినట్లు చేసిందని, జగన్ కోసం నిస్వార్ధంగా కష్టపడిందని,అధికారంలో రావడానికి ఆమె కృషి ఎంతో ఉందని చెప్పడం ద్వారా పాపకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనని క్లారిటీ ఇచ్చుకున్నారు.కాబట్టి విజయమ్మ తన స్టాండ్ ఏంటో చెప్పేశారు. ఆస్తి పంపకాల విషయంలో షర్మిలవైపే నిలిచారు. ఇప్పటికే జగన్ కు విజయమ్మ దూరంగా ఉంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇద్దరి మధ్య రావొద్దనుకుని అమెరికాకే పరిమితం అయ్యారు. కాబట్టి ఇప్పుడు విజయమ్మ మధ్యవర్తిగా తాను చెప్పాల్సినవి చెప్పారు. అయితే ఇద్దరూ తల్లి మాట వినేటట్లు ఉంటే ఈ గొడవ రచ్చకెందుకు ఎక్కుతుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. విజయమ్మ మాట వినేదే లేదని జగన్ వర్గం అంటున్న మాట. అందుకే విజయమ్మ లేఖపై వైసీపీ ఎక్స్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ లెటర్ కూడా రిలీజ్ చేసింది. అందులో ఏం చెప్పారంటే.. వైఎస్సార్ సతీమణిగా, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి తల్లిగా విజయమ్మని తాము గౌరవిస్తామని, అయితే ఆమె విడుదల చేసిన బహిరంగ లేఖ ద్వారా ఆమె షర్మిల ఒత్తిడికి లొంగిపోయారని అర్థమవుతోందని రాసుకొచ్చారు.అంతే కాదు.. విజయమ్మ రాసిన లేఖలో జగన్ బెయిల్ రద్దు కుట్రను ప్రస్తావించకపోవడం చూస్తుంటే ఇది వివాదాన్ని మరింత పెంచేందుకు చేస్తున్న ప్రయత్నంగానే కనిపిస్తోందని వైసీపీ అంటోంది. ఇది ముమ్మాటికీ చంద్రబాబుకు మేలు చేయడమే అని, విజయమ్మగారికి ధర్మమేనా.. అంటూ ప్రశ్నిస్తోంది జగన్ వర్గం. ఇద్దరు బిడ్డల మధ్య తటస్థంగా ఉండాల్సింది పోయి ఆమె ఇలా పక్షపాతంగా వ్యవహరించడం బాధాకరమని, విజయమ్మ వ్యవహారంతో వైఎస్సార్ అభిమానులు కలత చెందుతున్నారంటూ రాసుకొచ్చారు. సో అదీ మ్యాటర్. అంటే ఈ ఎపిసోడ్ ఇంకా కంటిన్యూ అవుతుందని, లెక్కలు తేలే వరకు ముగిసేది కాదన్న విషయమే ఏపీలో అందరికీ అర్థమవుతున్న విషయం.వైసీపీ అలా కౌంటర్ లెటర్ రిలీజ్ చేసిందో లేదో.. ఇలా షర్మిల కూడా మరోసారి రంగంలోకి దిగారు. జగన్ బెయిల్ రద్దు చేసేందుకు కుట్ర అనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదు.. 32 కోట్లు విలువ చేసే కంపెనీ స్థిరాస్తి మాత్రమే అని గుర్తు చేస్తున్నారు. స్టేటస్ కో ఉన్నది షేర్స్ మీద కాదని, గతంలో కూడా ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసినప్పటికీ.. వాటి షేర్లు.. స్టాక్ మార్కెట్ లో ట్రేడింగ్, ట్రాన్స్ ఫర్లను మాత్రం ఆపలేదంటున్నారు. 2019లో షర్మిలకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని స్పష్టంగా పేర్కొంటూ %మీూఖ% మీద సంతకం చేసినప్పుడు బెయిల్ రద్దు అవుతుందని తెలియదా అని మరోసారి ప్రశ్నించారు.అంతే కాదు మరో ఎగ్జాంపుల్ ఇచ్చారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్ పవర్ కి చెందిన, సరస్వతి షేర్లను 42 కోట్లకు అమ్మ విజయమ్మకు ఎలా అమ్మారని ప్రశ్నిస్తున్నారు. షేర్స్ ట్రాన్స్ ఫర్ కి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని తెలుసు కాబట్టే అలా చేశారని, ఇప్పుడు మాత్రం రాజకీయాలు చేస్తున్నారంటూ కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. సో ఏ లెక్కన చూసినా ఈ ఆస్తి వివాదం ఇప్పట్లో సద్దుమణిగేలా కనిపించడం లేదు. వైఎస్సార్ చెప్పారు కాబట్టి వాటాలు వదులుకోబోనని షర్మిల అంటున్నారు. ఇవ్వాల్సినవి ఇచ్చేశాను, ఇక ఇచ్చేదేమీ లేదని జగన్ అంటున్నారు. మ్యాటర్ ఇక కోర్టులే తేల్చాలి.

# సేఫ్ జోన్ కోసం.. విడుదల రజనీ పాట్లు

అక్షరవిజేత,గుంటూరు బ్యూరో:

వైసీపీని వీడే ఆలోచనలో ఆ మాజీ మంత్రి. ఈ మధ్య జంప్ అయిన నేతలతో లాభియింగ్.. ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని ఆ పార్టీ అధినేత. బాబు గారి శిష్యురాలిని అని చెప్పుకున్నారు. ఆయన నాటిన మొక్కను అని గర్వంగా గర్జించారు. తర్వాత జగనన్న ఆదరించిన ఆడపడుచునని సంబరపడిపోయారు. ఐదేళ్లు అధికార పార్టీలో వెలిగిపోయి బీసీ మహిళ నేతగా, మంత్రిగా పార్టీలో ప్రభుత్వంలో ప్రాధాన్యం దక్కించుకుని తన దారి తాను వెతుక్కుంటున్నారట ఆ మాజీ మంత్రి. తగిన గుర్తింపు ఇచ్చిన జగన్‌కు పార్టీకి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారట. జనసేనలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారట మాజీ మంత్రి చిలకలూరు మాజీ ఎమ్మెల్యే విడుదల రజని.ఇప్పుడు ఫ్యాన్ పార్టీ కంటే అధికార పార్టీలో ఉండడమే బెటర్ అని అనుకుంటున్నారట.అందుకే జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారట. వైసీపీ అధికారం కోల్పోయినప్పటి నుంచి పార్టీ మారాలని ప్రయత్నాలు బిజీగా ఉన్నారట. విడుదల రజిని అందుకు ఇన్నాళ్లు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆమె ప్రయత్నాలు వర్కౌట్ కాలేదని తెలుస్తోంది.మొదట్లో విడుదల రజిని బీజేపీలోకి వెళ్తారు అని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆమె జనసేన గూటికి చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని అంటున్నారు. అయితే,ఈ మధ్య బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేనలో చేరడంతో విడుదల రజిని జంపింగ్ ఆశలు మళ్లీ చిగురించాయని తెలుస్తోంది. ఆయన ద్వారా జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారట. అయితే బాలినేని వైసీపీని వీడెందుకు ముందు విడుదల రజిని ఆయనతో సమావేశమయ్యారు.పార్టీ వీడియొద్దని కోరినట్లు ప్రచారం జరిగింది. అయితే, బాలినేని పార్టీ వీడుతారని విడుదల రజనీకి ముందే తెలుసని ఆయనతో పాటే జంప్ కావాలని భావించారని విడుదల రజనిని జాయిన్ చేసుకునేందుకు పవన్ సిద్ధంగా లేరని అంటున్నారు. బాలినేని చేరికకే అన్ని ఆలోచించారని చర్చ ఉంది. అందుకే విడుదల రజిని జాయిన్ చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని ఈ ప్రచారం జరుగుతోంది. అయినా జనసేనాని ఒప్పించేందుకు పెద్ద ప్రయత్నాలు చేస్తున్నారట విడుదల రజిని.గత ఎన్నికల్లో గుంటూరు నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో పాటు రాజకీయ పరిస్థితులు అవినీతి ఆరోపణలతో జంపింగ్ సరైన నిర్ణయం అని భావిస్తున్నారట విడుదల రజిని. రజిని విషయంలో పవన్ అంత పాజిటివ్‌గా లేనట్టు చెప్తున్నారు జనసేన నేతలు. క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలనే చేర్చుకుంటామని అంటున్నారట. రజనీపై ఉన్న అవినీతి ఆరోపణలు వివాదాలతో ఆమెను చేర్చుకోవడంపై అంతగా ఆసక్తి చూపడం లేదని అంటున్నారుసైబరాబాద్‌లో నాటిన మొక్కను సార్ అంటూ ఏపీ పాలిటిక్స్‌లో అడుగుపెట్టిన విడుదల రజిని వైసీపీలో చేరాక ఎమ్మెల్యేగా మంత్రిగా గుర్తింపు తెచ్చుకున్నారు. టీడీపీలో ఉండగా చంద్రబాబును పొగడ్తలతో ముంచేత్తిన రజిని వైసీపీలో కూడా జగన్‌పై అంతే స్థాయిలో వీరవిధేయత చాటుకునేవారు. ఈ క్రమంలో రెండున్నరేళ్లపాటు మంత్రిగా పనిచేసే అదృష్టాన్ని దక్కించుకున్నారు. గెలిచిన తొలిసారి మంత్రి అయిన రజిని ఎంత గుర్తింపు తెచ్చుకున్నారో అంతకుమించిన వివాదాల్లో చిక్కుకున్నారు.అవినీతి ఆరోపణలపై పోలీసు కేసులు నమోదు కావడంతో జనసేనలోకి జంప్ సేఫ్ జోన్ లోకి వెళ్లే ప్లాన్ చేస్తున్నారట. చిలకలూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయలను కమిషన్ గా తీసుకున్నారని విడుదల రజనీపై ఆరోపణలు ఉన్నాయి.ఈ భాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగి ఇచ్చేసారని చెబుతున్నారు. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజిని.ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తాను అని అప్పటి వైసీపీ ఇన్చార్జి మల్లుల రాజేష్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేష్ కు కొంత మొత్తం తిరిగి ఇచ్చిన ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాజేష్ నాయుడు ఓవైపు వెంటాడుతూ ఉండగా మరో వైపు చిలకలూరిపేట స్టోన్ క్రషర్ల యజమానులు కొందరు మాజీ మంత్రి విడుదలపై ఏసీబీకి ఫిర్యాదు చేశారు. తమ క్రషర్లు నడపాలంటే ఐదు కోట్లు తనకు ఇవ్వాలని రజిని డిమాండ్ చేశారని లేదంటే 50 కోట్ల జరిమానా విధించేలా విజిలెన్స్ కేసులు నమోదు చేయిస్తానని బెదిరించాలని ఆరోపించారు.దీంతో ఈ కేసులో రజనీపై చర్యలకు రంగం సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉండగా హల్చల్ చేసిన మాజీ మంత్రి విడుదల రజిని అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్ లో పడిపోయారట. కేసులు అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్ ఏ సరైన మార్గం అనుకుంటున్నారట. విడుదల రజిని ఎన్నాళ్ళని సైలెంట్‌గా ఉంటాం. జనసేన గూటికి చేరి సేఫ్ జోన్ లో ఉంటే ప్రశాంతతైన దక్కుతుందని అనుకుంటున్నారట మాజీ మంత్రివర్యులు.

## ఓర్సువెంకటయ్య భౌతికకాయానికి నివాళి



అక్షరవిజేత,చారకొండ:

చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన ఓర్సు వెంకటయ్య వయస్సు 45,ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.వెంకటయ్య కు భార్య,ముగ్గురు కూతుళ్ళు,కుమారుడు ఉన్నాడు.గురువారంవెంకటయ్యభౌతకకాయాన్నికిగ్రామప్రజలు,గ్రామపెద్దలు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కాయితిఆశాదీప్ రెడ్డి వెంకటయ్య మరణించిన సమాచారం కాంగ్రెస్ నాయకులతో తెలుసుకొని వారి కుటుంబానికి తక్షణ ఆర్థికసాయంగా10వేలరూపాయలు గ్రామ కాంగ్రెస్ పార్టీకి అందజేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అండగా ఒకభరోసాగా మేమున్నామంటూ చంద్రాయన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున 22 వేలు,వారి కుటుంబ సభ్యులకు మొత్తం 32 వేలుఆర్థిక సాయంగా అందజేశారు.గ్రామ పార్టీఅధ్యక్షులు చిలికేశ్వరం నారయ్య మాట్లాడుతూ పార్టీ తరపున కుటుంబానికి అండగా,ప్రభుత్వ సాయం కోరుతామని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడంజరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్ర సురేష్,పార్టీ ప్రధాన కార్యదర్శి దేరంగుల అల్లాజీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధగోని సాంబయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సొప్పరి పర్వతాలు,నాయకులు బాధగోని వీరయ్య గౌడ్, చిలికేశ్వరం శంకర్,జమ్ముల బాలచంద్రి,గడ్డమీద శ్రీను, గడ్డమీది బాలు,వాన రాశి నరేష్,రేపని సహదేవ్,బోదాసు నరసింహ,చిలికేశ్వరం బాలచంద్రి, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మెటీరియల్ పంపిణీ



అక్షర విజేత మామడ

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మెటీరియల్ ను పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింట సర్వేను పగడ్బందీగా నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గంగసాగర్ రెడ్డి, ఎంపివో సుశీల్, ఎఎస్ఓ హరీష్ .పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## తక్షణమే వడ్లకొనుగోళ్ళుప్రారంభించాలి

### సోయాబీన్ మద్దతు ధర.4800 నిర్ణయించి కొనుగోళ్ళు ప్రారంభించాలి



అక్షరవిజేత,గాంధారి:

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కిసాన్ సంగ్ రైతులు తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని మరియు తమ యొక్క డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని మండల తహశీల్దార్, కి వినతి పత్రము ఇవ్వడం జరిగింది

**మాయొక్క డిమాండ్**

1. వరి కోతలు కోసి నెల రోజులు అయినది. కాని ఎక్కడ కూడా కొనుగోలు ప్రారంబించలేదు. కావున తక్షణమే వడ్ల కొనుకోలు ప్రారంభించాలి.
2. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి.
3. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరిపడు తాటిపత్రి అందించాలి.
4. రైతులు పండించిన ప్రతి పంటకు, ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలి.
5. వడ్ల బస్తా 40.కి. 650 గ్రాములు మాత్రమే కాంట చేయాలి.
6. కాంట అయిన వెంటనే రైతులకు తట్ పట్టి (%=వష్జ్%) ఇవ్వాలి.
7. కాంట అయిన 24గం" లలో రైతులకు డబ్బులు చెల్లించాలి.
8. హమాలి డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలి, రైతుల పై మోపరాదు.
9. సోయాబిన్ మద్ధతు ధర, రూ. 4.800 ప్రభుత్వం, నిర్ణయించింది.

తక్షణమే కానుగోలు కేంద్రాలు, ప్రారంభించాలని కోరుతున్నాము
మండల అధ్యక్షుడు, మండలము భారత్ కిసాన్ సంఘ్
కామారెడ్డి జిల్లా – 503111.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వై వెంకటరమణ

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా ఇటీవల బదిలీలలో నియమించబడిన డాక్టర్ వై వెంకట రమణ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డి ఎం హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది, ప్రోగ్రాం అధికారులు నూతనంగా నియమింపబడిన డిఎంహెచ్ఓకి పుష్పగుచ్చము, శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ ని, అడిషనల్ కలెక్టర్ సుధీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్ వి. శ్రీనివాసులు డిప్యూటీ డెమో పాల్గొన్నారు.

# సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో టెలి కాన్ఫరెన్స్లో అవగాహన సదస్సు నిర్వహించిన కలెక్టర్ ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా సర్వేపై ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నంబరు 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ,కుల సర్వే) పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి సంబంధిత ఆర్డీవో లు, తాసిల్దారులు, ఎంపీడీవోలకు కలెక్టర్ సామాజిక, ఆర్థిక, సర్వే మార్గదర్శకాలపై మండలాల ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాకులు సూపర్వైజర్స్ కరెక్ట్ గా నియమించుకోవాలని 10% రిజర్వ్ స్టాప్ అందుబాటులో ఉంచుకోవాలని ఎన్యూమరేషన్ బ్లాకులో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 1.68 లక్షల కుటుంబాలున్నాయని 1600 మంది ఎన్యూమరేటర్లు తో సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియలో సూపర్వైజర్స్ పది శాతం



రాండంగా డేటా ఖచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ లో ఉన్న వార్డులలో ఏ ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టరాదన్నారు.అనంతరం మండల అభివృద్ధి అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడాతూ రాష్ట్రంలోని

**సంపూర్ణ అవగాహన సదస్సు...**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

షెడ్యూల్ కులాలు షెడ్యూల్డ్ తెగలు వెనుకబడిన తరగతులు ఇతర బలహీన వర్గాల అభివృద్ధి కొరకై వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం కోసం ఈ సర్వే ప్రభుత్వం చేపడుతున్నట్లు క్షేత్రస్థాయిలో

సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదరపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబంధిత తాసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలలో ప్రభలుతున్న విషజ్వరాలు




- నిర్లక్ష్యం వహిస్తే ప్రజలకు తప్పదు భారీ మూల్యం
- తూతూ మంత్రంగా పల్లెల్లో క్లోరినేషన్ ప్రక్రియ
- ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు
- పల్లెలలో పరిశుభ్రత మరిచిన సంబంధిత అధికారులు.

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

మర్రిపాడు మండల వ్యాప్తంగా విష జ్వరాలు ప్రభలుతున్నాయి. ఎక్కువ భాగం పల్లెల్లో అపరిశుభ్రమైన వాతావరణం మరియు మురికి నీరు నిల్వ ఉండడంతో పల్లెలలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు కాయకష్టం చేసి పది రూపాయలు తెచ్చుకుంటే విష జ్వరాలు సోకి అంతకుమించి అధిక మొత్తంలో ఆసుపత్రికి ఖర్చు పెట్టవలసిన పరిస్థితులు నెలకొన్నాయి . పేద ప్రజలు బ్రతుకు భారంతో అల్లాడుతుంటే మరోవైపు అనారోగ్యంతో ఆసుపత్రికి తిరిగి తిరిగి ఉన్న ఆస్తులు అమ్ముకోవాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. దేశానికి పట్టుకొమ్మలు అయిన పల్లెలలో పరిశుభ్రత క్షీణించి ఎక్కడ చూస్తున్న నిల్వ ఉన్న మురికి నీరు.. ఆ నీటి మీద కాపురం ఉండే దోమలు ప్రత్యక్షమై.. ప్రజల రక్తాన్ని పీల్చడమే కాకుండా డెంగ్యూ,మలేరియా మరియు టైఫాయిడ్ లాంటి భయంకరమైన విషజ్వరాల రూపంలో వ్యాధులు ప్రబలుతున్నాయి. వచ్చిన విష జ్వరాలను నయం చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే అక్కడ బ్లెడ్ టెస్ట్ రిజల్ట్ లు వచ్చేందుకు ఎక్కువ సమయం పడుతుందని ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే అక్కడ అడుగుపెట్టిన దగ్గర నుండి తిరిగి రోగం నయం అవ్వి బయటికి వచ్చేసరికి ఉన్న ఆస్తులు కాస్తా అమ్ముకోవాల్సిన పరిస్థితులు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నవి. ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్ళినప్పుడు బ్లెడ్ టెస్ట్ లతో మొదలుకొని మందులు మరియు వైద్యుని ఫీజుల వరకు ఎక్కువ మోతాదులో జలగలాగా పట్టి పిప్పి పీల్చి చేస్తున్నారని..మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో డెంగ్యూ జ్వరాలు సోకి కొంతమంది చిన్నారుల ప్రాణాలు వదిలిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నవి చూసే ఉంటాము. వాస్తవానికి ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటిలో నివసించే చిన్న పెద్ద అనే తారతన్యం లేకుండా ఇంటికి ఒక్కరికి అయినా జలుబు,దగ్గు మరియు జ్వరం లాంటి సీజనల్ వ్యాధులు సోకి ఉన్నాయి. కరోనా ముప్పు తప్పి కొద్ది కాలమే అవినా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వైద్య నిపుణులు హెచ్చరికలు జారీ చేసిన జాగ్రత్తలు కూడా పాటించకుండా ఉండటం గమనార్థం..స్థానిక మండల వైద్య అధికారులు ప్రతి గ్రామంలోకి వెళ్లి ఆ గ్రామాల ప్రజలకు పరిసరాల శుభ్రత పట్ల అవగాహన కల్పిస్తూ హెల్త్ క్యాంప్ కార్యక్రమాలు చేపట్టాలని పల్లెల్లోనే రక్త పరీక్షల నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఇండ్ల మధ్యలో ఉండే ఎరువు దిబ్బలు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువే.. అంతేకాకుండా మంచి నీళ్ల ట్యాంకులలో నీరుని కనీసం నెలకు ఒక మారు అయినా క్లోరినేషన్ చేయవలసిన ఉండగా సంబంధిత అధికారులు మాత్రం దాని జాడ మరిచారని గ్రామాలలో మురికి నీరు చేరిన ప్రదేశాలలో హైపో క్లోరినేషన్ పిచికారి చేయవలసిన పరిస్థితులు ఉండగా అవి కూడా చేయించడం లేదని కనీసం మురికి నీరు చేరిన ప్రదేశాలలో బ్లీచింగ్ అయినా చల్లితే కొంతమేర వరకు ఐనా రోగాలు దూరం అవుతాయని పల్లె ప్రజలు అంటున్నారు. అధికారులు మరియు రాజకీయ నాయకులు పల్లెలలోకి వచ్చిన సమయాలలోనే బ్లీచింగ్ పౌడర్ అప్పటికప్పుడు చల్లి తూతూ మంత్రంగా చేస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు ఇప్పటికే అయినా సంబంధిత అధికారులు ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని సీజన్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తారని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# వికారాబాద్‌లో సంచలనం సృష్టించిన మణప్పురం కేసు నిందితుడి ఆరెస్ట్

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఇటీవల వికారాబాద్ పట్టణం లో మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ లో భారీ దొంగతనం జరిగి సంచలనం సృష్టించిన కేసులోని నిందితుడిని కర్ణాటక రాష్టం లోని ఔరద్ తాలూకా లోని నారాయణపూర్ గ్రామం లో అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి శుక్రవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. 19న వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు మణప్పురం రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ నుండి వికారాబాద్ పట్టణం లోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ నందు ఆడిటర్ తన టీం సభ్యులతో కలసి 16న అడిట్ చేయగా ఒక బంగారం ప్యాకెట్ తక్కువ వస్తుంది అని నాకు ఫోన్ చేసి తెలపగా నేను 17న వికారాబాద్ బ్రాంచ్ కి రాగ వికారాబాద్ బ్రాంచ్ లో మేనేజర్ విశాల్ లేకపోవడం తో అతనికి ఫోన్ చేయగా విశాల్ ఫోన్ లేపకపోవడంతో అనుమానం వచ్చి స్ట్రాంగ్ రూమ్ తెరచి ఆడిటర్ ఇతర సభ్యులతో కలసి అడిట్ నిర్వహించగా మొత్తం 63 బంగారం నగల ప్యాకెట్ లు కనిపించడం లేదు. వీటి మొత్తం బరువు సుమారు 2944.226 గ్రాములు, సుమారు వాటి విలువ 2,10,80,290 రూపాయలు ఉంటుంది. వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ విశాల్ తన కంపెనీకి నమ్మకద్రోహం చేసి, మోసపూరితంగా బంగారు నగల దొంగతనం చేసినాడు. అతనికి వికారాబాద్ మణప్పురం ఉద్యోగులు అయిన జూనియర్ అసిస్టెంట్ లు శివప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆడిటర్ రాజకుమార్ లు సహకరించారు అని ఫిర్యాదు రాగ





వికారాబాద్ ఎస్పి ఆదేశాల మేరకు వెంటనే వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య ఆధ్వర్యంలలో ప్రత్యేక బృందలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించి నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ఏ1 నిందితుడు విశాల్ ను తన స్వగ్రామం నారాయణపూర్ గ్రామం లో అరెస్టు చేసి వికారాబాద్ డిఎస్పి ముందు హాజరుపర్చడం జరిగింది.

### నేరం చేసిన విధానం

నేరస్థుని వివరాల లోకి వెళితే నేరస్థుడు విశాల్ జులై 2023 నుండి వికారాబాద్ మణప్పురం బ్రాంచ్ నందు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మణప్పురం గోల్డ్ లోన్ కంపనీ నిబందనల ప్రకారం ఈ కంపనిలో గోల్డ్ లోన్ తీసుకోవాలంటే ఆధార్ కార్డ్, పాన్ కార్డ్,మొబైల్ నెంబర్ బంగారం తీసుకొని బ్రాంచ్ కి వెళ్ళాలి. ఆన్లైన్ కస్టమర్ వివరాలు నమోదు చేసి కస్టమర్ ఐడి అయిన తర్వాత బంగారం నాణ్యతా ను పరిశీలించి ఒక గ్రామ్ ప్లేడ్జ్ విలువ 5,000 రూపాయలు వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. ఒక సారి ఒక కస్టమర్ ఐడి నమోదు అయిన తర్వాత ఆ కస్టమర్ మళ్ళీ గోల్డ్ లోన్ తీసుకోవాలంటే బంగారం తప్ప ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేదు. ఎన్ని సార్లు అయిన బంగారాన్ని పెట్టుకోవచ్చు. తమ బిజినెస్ కొరకు ప్రతి రోజు ఒక లోన్ తప్పకుండా చేయాలని కంపెనీ నిబంధనల ప్రకారము దానిని తన అవసరాల కోసం బ్రాంచ్ హెడ్ అయినా మనప్పరం మేనేజర్ విశాల్ వియోగించుకొని మేనేజ్మెంట్ డబ్బును నకిలీ లోన్లు ద్వారా నగదు రూపములో తీసుకొని ఖజేయాలని పన్నాగం పన్ని తన క్రింది స్థాయి సిబ్బందిని తను నిజాయితీ పరుడిగా నమ్మించి మొత్తం 20 మంది కస్టమర్ల పైన 63 నకిలీ ఇన్ వెంటరీ ఐడిలు నమోదు చేసి మొత్తం 1 కోటి 24 లక్షల రూపాయలు బ్రాంచ్ నుండి తీసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పై అధికారులు ఆడిట్ కు వచ్చే సమయం లో నిందితుడు ఏ ఏ ఐడిలలో ఆడిట్ జరుగుతుందో అట్టి ఐడిల సమాచారం ముందుగానే తెల్సుకోని అ ఐడి లలో సరిపడా బంగారాన్ని చెకింగ్ సమయములో పెట్టేవాడు.ఈ విధంగా బంగారాన్ని తాను చేసిన నకిలీ ఐడిలు గుర్తు పట్టకుండా తయారు చేసి చూపించే వాడు. ఈ విధంగా డబ్బులు తీసుకొని కోట్లు సంపాదించాలని దురాశతో బెట్టింగ్ పెట్టడం జరిగింది. ఇందులో కొంత డబ్బు తన సొంతనికి కూడా వాడుకోవడం జరిగింది. కస్టమర్ల కుదువ పెట్టిన బంగారం ప్యాకెట్ల నుండి 5 ప్యాకెట్లు దొంగతనం చేసి పారిపోగా నమ్మదగిన సమాచారం మేరకు నిందితున్ని వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి 5 బంగారం ప్యాకెట్లు లోని 83గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల డబ్బులను రికవరీ చేయడం జరిగింది.2944.226 గ్రాములు బంగారానికి సంబంధించిన కేసు అవ్వడం వలన ఇట్టి కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఫిర్యాదు రాగానే కేసు క్రైమ్ నెంబర్ 383,2024, బి ఎన్ ఎస్ సెక్షన్లు 303(2), 316(5), 318(4)ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగింది.

నేరస్థునికి సహకరించిన వారిపైన , ఆడిట్ నిర్వహించిన వారిపైన , విజిలెన్స్ టీమ్, క్రికెట్ బెట్టింగ్ నిర్వహాకులపైనా దర్యాప్తు కొనసాగడం జరుగుతుంది.

అలాగే మునప్పరం లో గల కస్టమర్స్ ఏ బంగారము దొంగలించ బడలేదు . మునప్పరం లో గల ఏ కస్టమర్ కూడా దిగులు చెందనవసరము లేదు అని ఎస్పీ తెలిపారు.వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాములు ఇతర అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# జమిలికి సిద్ధం కావాలని కాకాణి పిలుపు





**అక్షరవిజేత,వెంకటాచలం/నెల్లూరు బ్యూరో :**

జమిలి ఎన్నికలు రానున్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వెంకటాచలం మండలంలోని పలు గ్రామాల్లో కాకాణి పర్యటించడం జరిగింది.సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలంలోని కసుమూరు, శ్రీరామపురం గ్రామాలలో పర్యటించి కసుమూరులో ఇటీవల ప్రమాదానికి గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ హుసేన్ ను, అనారోగ్యానికి గురైన షేక్ ఇలియాజ్ ను, ఇటీవల అనారోగ్యానికి గురైన శ్రీరామపురం గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ నాయకులు నెల్లూరు రవీంద్ర నాయుడు సతీమణి సుధమ్మను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, "ఒక దేశం - ఒక ఎన్నికలు" విధానాన్ని ముందుకు తీసుకుని వెళ్తున్నామని ప్రకటించిన నేపథ్యంలో, 2026 సంవత్సరంలోనే సార్వత్రిక ఎన్నికలు జరగవచ్చునని..ఆంధ్ర రాష్ట్రంలో ఏనాడూ ఎన్నికలు జరిగినా, నెల్లూరు జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఒక్క తాటిపైకి వచ్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని.. కూటమి ప్రభుత్వం 5 నెలల కాలంలోనే, పాలనలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందడంతో ప్రజలలో పెద్ద ఎత్తున వ్యతిరేకత కనబడుతుంది.కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందని..ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి మద్దతుగా ఓటు వేసి మోసపోయామని, ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, అతి తక్కువ కాలంలోనే మాట్లాడుకోవడం ప్రారంభించారు.కూటమి ప్రభుత్వంలో మాఫియాలు రాజ్యమేలుతున్నాయి తప్ప, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని..సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం మాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, బూడిద మాఫియా, మట్టి మాఫియా, రియల్ ఎస్టేట్ మాఫియాలు, విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయి.జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఎవ్వరికీ ఎక్కడ కష్టం వచ్చినా, అండగా నిలబడుతామని..జిల్లాలో ఎక్కడ పర్యటించినా, విశేషంగా ఆదరిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు.

# విద్యుత్ చార్జీలపై సిగ్గు లేకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఎంటి..?



**-బీఆర్ఎస్ నాయకులపై డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆగ్రహం**

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత పది సంవత్సరాలలో విద్యుత్ చార్జీలు పెంచి గృహ వినియోగదారుల, వ్యాపార వినియోగదారుల, నడ్డి విరిచిన బిఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తుంటే, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు, పెంచిన విద్యుత్ చార్జీలు చాలా ఉన్నాయన్నారు. అందులో భాగంగా గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని విధ్వంసం చేయటంతో పాటు, అడ్డగోలు విద్యుత్తు ఛార్జీలను పెంచి వినియోగదారులకు, వాతలు పెట్టిందని పేర్కొన్నారు. ఛార్జీల పెంపుతో తెలంగాణలోని అన్ని వర్గాలపై మోయలేనంత భారం మోపింది తెరాస ప్రభుత్వమేనని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో విద్యుత్తు ఛార్జీలు పెంచనే లేదని, ఆ పార్టీ నేతలు అబద్దాలు వల్లిస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటగట్టేందుకు, కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. 2015-2016లో డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్, అన్ని కేటగిరీల నుంచి విద్యుత్తు ఛార్జీల ద్వారా రాష్ట్రంలోని డిస్కంలు (ఎస్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్) రూ.18845 కోట్లు వసూలు గత ప్రభుత్వం చేసిందన్నారు. 2023%-%24లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి విద్యుత్తు ఛార్జీల ద్వారా డిస్కంలకు వచ్చిన రాబడి రూ. 43439 కోట్లు. ఈ లెక్కన పదేండ్లలో అన్ని వర్గాలపై అప్పటి ప్రభుత్వం వడ్డించిన, విద్యుత్తు ఛార్జీల భారం రూ.24594 కోట్లు. ఇందు లో పెరిగిన కనెక్షన్లు పెరిగిన విద్యుత్తు వినియోగం పక్కనపెట్టిన, దాదాపు రూ.20 వేల కోట్ల భారం ఛార్జీల పెంపు తెరాస ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. గత తెరాస ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచడం వల్లే ఈరోజు ఈ దుస్థితి నెలకొందన్నారు.

...2014 నుంచి 2024 మధ్య కాలంలో గత ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలను పెంచిన తీరు

2015-16 సంవత్సరంలో 5శాతం విద్యుత్తు ఛార్జీల పెంపు. 2016-17లో అంతకంటే ఎక్కువగా 8శాతం ఛార్జీలను పెంచిందన్నారు. 2022-23లో భారీ మొత్తంలో ఒకేసారి 16శాతం ఛార్జీల పెంచి వినియోగదారులపై ఒకేసారి రూ.6 వేల కోట్లకుపైగా భారం మోపిందని పేర్కొన్నారు. 2020కి ముందు ఫిక్స్ ఛార్జీల ప్రస్తావన లేనే లేదు. గృహ వినియోగదారుల నుంచి ఫిక్స్ ఛార్జీలను వసూలు చేయటం మొదలు పెట్టింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. తర్వాత అయిదేండ్లు ఛార్జీలు పెంచలేదంటూ ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చాటుమాటు ఛార్జీలు వడ్డించి ప్రజలను మోసం చేసింది. పేదలను, మధ్య తరగతి ప్రజలను ఏ ఒక్క వర్గాన్ని కూడా వదిలి పెట్టకుండా గత ప్రభుత్వం ఒక్కో యూనిట్ పై 50 పైసల నుంచి ఒక రూపాయి చొప్పున వడ్డించింది. వీటితో పాటు ఫిక్స్ కస్టమర్ ఛార్జీలను కూడా పెంచింది. అప్పుడు వినియోగదారుల నుంచి అన్ని చోట్ల ఆందోళనలు చేసినా బీఆర్ఎస్ పెడచెవిన పెట్టిందన్నారు. మరోవైపు విద్యుత్తు సంస్థల లాభనష్టాలను వెల్లడించకుండా గత ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని సర్వనాశనం చేసింది. అందుకే తెలంగాణలోని డిస్కంలు వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయాయి. ఏడాదికోసారి డిస్కంలు ఈఆర్సీకి సమర్పించాల్సిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికలను (ఏఆర్ఆర్) గత 2014-15, 2019-20, 2020- 21, 2021-22 సంవత్సరాల్లో డిస్కంలు ఈ నివేదికలను (ఏఆర్ఆర్) కూడా దాఖలు చేయలేదు. తమ ప్రభుత్వ నిర్వాకాన్ని దాచిపెట్టి ఈ ప్రభుత్వం రూ.18 వేల కోట్ల ఛార్జీలు పెంచుతుందని, బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం ఆయన పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలను పెంచలేదు. డిస్కంలు ప్రతిపాదించిన రూ.1200 కోట్ల ఛార్జీల పెంపు భారం కూడా వినియోగదారులపై పడకుండా, ప్రభుత్వమే సబ్సిడీ మొత్తం భరించేందుకు సిద్ధపడిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఛార్జీలను పెంచకపోగా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలు ప్రారంభించింది. అందులో భాగంగా 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందిస్తోంది. గృహజ్యోతి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. దాదాపు 50 లక్షల గృహాలకు జీరో బిల్లులు జారీ చేస్తోంది. నేను చెప్పిన వాటిలో అబద్ధాలు వున్న, ప్రశాంత్ రెడ్డికి పేద ప్రజలపై మక్కువ ఉంటే, ప్రశాంత్ రెడ్డి చర్చకు రావాలని, సమయం స్థలం మీరే నిర్ణయించి తెలిపితే మేము రావడానికి సిద్ధంగా ఉన్నామని బహిరంగ చర్చకు ప్రశాంత్ రెడ్డి సిద్ధం కావాలని మానాల మోహన్ రెడ్డి సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోదిరే స్వామి, టౌన్ అధ్యక్షులు నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరాడి రాజు, బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షులు నాగేంద్రబాబు, మండల యువజన అధ్యక్షులు బద్దం అవినాష్, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, చంద్రు నాయక్, సురేష్, బొర్రన్న, విక్రమ్, నరసయ్య, నవీన్, వంశీ, అనిల్, శ్యామ్ రాజ్, మీరాజ్, కలీం, శ్రీను, సాయి, శివ, విక్రం, రత్నం, యాదగిరి, ఇక్రం, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత






- శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ.7 కోట్ల డ్రగ్స్ పట్టివేత
- నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్న స్వాధీనం
- 7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్న
- ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఎ అధికారులు

**అక్షర విజేత రాజేంద్రనగర్**

శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్ ను ఎయిర్పోర్ట్ అధికారులు పట్టుకున్నారు.శంషాబాద్ ఎయిర్ పోర్టులో శుక్రవారం (నవంబర్ 1) భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దాదాపు రూ.7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను డీఆర్ఎ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. దీపావళి పండుగ (అక్టోబర్ 31) రోజు బ్యాంకాక్ నుండి డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతోందని ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఎ అధికారులకు సమాచారం అందించారు. ఇంజలిజెన్స్ సూచన మేరకు అప్రమత్తమైన డీఆర్ఎ అధికారులు ఎయిర్ పోర్టులో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలోనే బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో వారిని అడ్డుకుని అధికారులు సోదాలు చేశారు. వారి చెక్-ఇన్ లగేజీని తనిఖీ చేయగా.. 13 ప్యాకెట్లలో గంజాయికి సంబంధించిన హైడ్రోపోనిక్ డ్రగ్స్ ను గుర్తించారు. నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్న స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ స్లగ్మింగ్ చేస్తోన్న ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు

## మెస్ చార్జీల పెంపుతో 8.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

**- ఉత్తర్వులు జారీపై ఎమ్మెల్యే కవ్వంపల్లి హర్షం.**



**అక్షరవిజేత,మానకొండూర్:**

రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలు సంక్షేమ వసతి గృహాలకు చెందిన 8.50 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు విద్యార్థులకు సంబంధించిన మెస్ చార్జీలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం ప్రకటిస్తూ ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన జారీ చేశారు మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపుతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నదని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మెస్ చార్జీలు రూ 950 నుంచి రూ 1330కు పెరిగాయని 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ 1100 నుంచి రూ 1540కు ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ 1500 నుంచి రూ 2100కు పెరిగాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు కాస్మొటిక్ చార్జీల విషయానికి వస్తే 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ 55 నుంచి 175 రూపాయల వరకు 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ 75 నుంచి రూ 275కు పెరిగాయని అలాగే 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ 62 నుంచి 150కు 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ 62 నుంచి 200 రూపాయలు పెంచడం జరిగిందని ఆయన వివరించారు గత బీఆర్ఎస్ పాలనలో ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచకపోగా సకాలంలో నైనా బోధన రుసుములు ఉపకార వేతనాలు అందించలేదని కవ్వంపల్లి ఆరోపించారు భవిష్యత్తుపై విద్యార్థులకు యువతకు ఆశలు కల్పిస్తూ కేసీఆర్ ప్రకటించిన బంగారు తెలంగాణ భ్రమల తెలంగాణగా మారిపోయిందని బీఆర్ఎస్ ప్రభుత్వ బాధ్యతారాహిత్య వైఖరితో విద్యారంగం మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేతకు గురైందని ఆయన విమర్శించారు అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి సంబంధిన పథకాల హామీలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడానికి అడుగులు వేస్తున్నారని అందులో భాగంగానే పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాలు సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమం రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ తో సహా మంత్రివర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి U/17 బాల బాలికల రబ్బి పోటీలకు ఎంపిక




**అక్షరవిజేత ,గాంధారి:**

గాంధారి మండలం లోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్వేష్, శ్రావ్య రాష్ట్ర స్థాయి యూ.17 బాల బాలికల విభాగం లో రబ్బి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మరియు పిడి నాగరాజ్ తెలిపారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రబ్బి పోటీల్లో ప్రతిభ చాటినట్లు తెలిపారు. వీరు నవంబర్ 8 నుంచి 10 వరకు మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. స్టాండ్ బై గా సమ్రీన్, ధన్ రాజు కుడా సెలెక్ట్ కావడం జరిగింది పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఫోన్‌ను తిరిగి అందజేసిన మోర్తాడ్ ఎస్సై

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన అబ్దుల్ జాకీర్ అనే వ్యక్తి అతని యొక్క సెల్ ఫోన్ రియల్ మీ ఫోన్ ను మోర్తాడ్ బస్టాండ్ ఏరియా ప్రాంతంలో పోగొట్టుకున్నట్లు, అబ్దుల్ జాకీర్ గత మూడు నెలల క్రితం ఫిర్యాదు చేశారని మోర్తాడ్ ఎస్సై విక్రం తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు సిఈఐఆర్, పోర్టల్ నమోదు చేయగా, పోర్టల్ ఆధారంగా పోగొట్టుకున్నట్టు సెల్ఫోన్ ఆచూకీ తెలుసుకొని, సెల్ఫోన్ ను తిరిగి తెప్పించి, సెల్ఫోన్ పోగొట్టుకున్న అబ్దుల్ జాకీర్ కు ఫోను అందజేసినట్లు తెలిపారు. తిరిగి ఫోన్ అప్పగించినందుకు మోర్తాడ్ ఎస్సై కు, పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దోన్ పాల్ గ్రామ చెరువులో చేప పిల్లల విడుదల

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోన్ పాల్ గ్రామంలో గల చెరువులో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మత్స అభివృద్ధికై 100శాతం సబ్సిడీ కింద ఉచితంగా చేప పిల్లలను మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మత్స కార్మికులు కలిసి చెరువులో చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మత్స కార్మిక కుటుంబాలు అభివృద్ధి పథంలో కొనసాగేలా సబ్సిడీ కింద చేప పిల్లలను అందిస్తున్నారని, ఇట్టి అవకాశాన్ని మత్స కార్మికులు సద్విని చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మత్స కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 8 మందిపై అట్రాసిటీ కేసు నమోదుసీఐ దొర రాజు

**అక్షర విజేత మండపేట**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిది గ్రామంలో

ముగ్గురు దళిత యువకులపై అగ్రవర్ణాల దాడి ఘటనలో ఏడిద గ్రామానికి చెందిన 8 మంది పై ఎస్సీ , ఎస్టీ , అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు మండపేట రూరల్ సీఐ పి. దొర రాజు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన మాట్లాడుతూ 8 మందితో పాటు మరి కొందరు ఈ కేసులో నిందితులుగా వున్నారని, వారందరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. కాగా మరి కొన్ని విషయాలను ప్రశ్నించగా బాధితులకు న్యాయం చేసే విషయం లో కొన్ని వివరాలు వెల్లడి చేయడం కేసు పురోగతికి అడ్డు వస్తుందని వెల్లడించేందుకు నిరాకరించారు. నేరానికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# కాంగ్రెస్ ది నయవంచన పాలన...!

## బిఅర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య

అక్షర విజేత గజ్వేల్:

: తెలంగాణ లో కాంగ్రెస్ నయవంచన పాలన కొనసాగుతుందని జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య అన్నారు.

శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు.. ప్రజా పీడనగా కనబడుతుందని మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య

ధ్వజమెత్తారు. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైెందని, ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందన్నారు. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు ఎస్తుపోతున్నారని, రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని మండిపడ్డారు. నోటికి వచ్చినట్లు మాత్రమే మాట్లడమే సీఎంకు తెలుసు అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. అడిగితే నోటికి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నాడన్నారు.

కొత్త హామీలు కాదు.. కేసీఆర్ పేదల కోసం మానవీయ కోణంలో ప్రారంభించిన పథకాలను కొనసాగించలేకపోతున్నారని మండిపడ్డారు. రైతు కోసం ఎకరానికి ఏటా రైతుబంధు 10 వేలు ఇచ్చామని, ఒక్క పంటకు కూడా ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. బతుకమ్మ చీరలు లేవు, రైతు బంధు లేదు రుణమాఫీ కాలేదు పంటలు కొనే దిక్కు లేదు అని అన్నారు. పత్తి ఎక్కడైనా కొనుగోలు చేశారా? అని నిలదీశారు. క్వింటాకు 7521 ఏంఎస్పీ అని చెప్పి మోసం చేశారని, దీంతో క్వింటా 5వేలకు అమ్ముకుంటున్నారన్నారు. బోనస్ అని చెప్పి బోగస్ అయిందన్నారు. మక్కల కొనుగోలు ప్రారంభం కాలేదని, రైస్ మిల్లులతో ఇంకా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోలేదన్నారు. సోయాబిన్ కొనుగోలు చేయడం లేదని, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లో రైతులు రోడ్డెక్కారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు."నిరుద్యోగుల హామీ ఏమైందని నిలదీశారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు అని కనీసం 20 వేల ఉద్యోగాల కన్నా నోటిఫికేషన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, విద్యార్థి భరోసా కార్డు అని కాంగ్రెస్ మోసం చేసిందని, నయాపైసా



ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని, విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే మొద్దు నిద్ర పోతున్నారని మండిపడ్డారు. తక్షణం పెండింగ్ డీఏలు, పీ ఆర్ సీ అని చెప్పి ఉద్యోగులను సీఎం మోసం చేశారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు దేశంలోనే పైసలు ఇవ్వని ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని దుయ్యబట్టారు. 317 జీవోకు పరిష్కారం చేయలేదన్నారు. ఉసురు పోసుకుని వర్గాలు ఏమైనా ఉన్నాయా? రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ప్రతిపక్షం బీఆర్ఎస్ పై దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ముఖ్యమంత్రికి మెదడు నిండా విషం తప్ప.. విజన్ లేదని ఎద్దేవా చేశారు. అవగాహన లేక, పరిపాలన రాక రాష్ట్రాన్ని దివాలా తీశావు అని, మేము పోరాటం చేస్తుంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావని, రుణమాఫీ గురించి మాట్లాడితే వికృతంగా మాట్లాడారని అన్నారు. రుణమాఫీపై ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి తనను బాడీ షేమింగ్ చేశారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి చేతకానితనం వల్లే తెలంగాణ ఆదాయం పడిపోయిందని ఆరోపించారు. మూసి అక్రమాలు బట్టబయలు చేసే ప్రయత్నం చేస్తే కేటీఆర్ పై మీద దాడి చేస్తున్నావు.. కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని పోరాటం చేస్తున్నావు అని సీఎంపై మండిపడ్డారు. మూసి అభివృద్ధికి కాదు, అవినీతి వ్యతిరేకం అని కేటీఆర్ చెప్పారన్నారు. బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, కేటీఆర్ క్యారెక్టర్ దెబ్బ తీసే యత్నం చేయడం కరెక్ట్ కాదన్నారు."

"కేటీఆర్ బావమరిది ఫ్యామిలీ ఫంక్షన్ చేస్తే తప్పుగా ప్రచారం చేస్తున్నారని, రేవ్ పార్టీ జరగకముందే అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, రేవ్ పార్టీల్లో కుటుంబ సభ్యులు ఉంటారా..? దీపావళి పండుగ జరుపుకుంటే దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫాంహౌస్ ఘటన వెనుక రేవంత్ ప్రభుత్వ కుట్ర ఉందని ఆరోపించారు. అది ఫాంహౌస్ కాదు.. రాజ్ పాకాల కొత్త ఇల్లు అని తేల్చి చెప్పారు. రేవ్ పార్టీ అని కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనిఖీలు చేసిన అధికారులే ఏమి దొరకలేదని చెప్పారని, దురదృష్టవశాత్తు కొన్ని మీడియాలు జరగంది, జరిగినట్లు ప్రచారం చేయడం బాధాకరం అన్నారు.మా అభిప్రాయాలు తీసుకోకుండా మంచిది కాదు... మీడియా ఆలోచించాలని కోరారు. కేటీఆర్ ప్రజల సమస్యల మీద కొట్లాడితే, కక్ష తీర్చుకునే విధంగా ప్రభుత్వం చూస్తున్నదన్నారు. కాంగ్రెస్ ఎంత భయపెట్టిన మేము పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

మూసి అభివృద్ధి ప్రారంభించిందే కేసీఆర్ అని, గోదావరి నీళ్ళు ముసికి తెచ్చే ప్రయత్నం చేసిందే ఆయన అని స్పష్టం చేశారు. మూసి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం, అరాచకాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడతాం అంటే సహించబోమన్నారు. పోలీసులు తమ కుటుంబ సభ్యులను తామే అరెస్టు చేసే ప్రయత్నం జరుగుతుందని, కాంగ్రెస్ నాయకులు తమను తామే చంపుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏక్ పోలీస్ విధానం అమలు చేస్తామని చెప్పి సెలవులు అడిగితే ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 39 మందిని సస్పెండ్, 10మందిని డిస్మిస్ చేశారని, పండగ పూట వారిని ఎందుకు ఏడిపిస్తున్నావ్ అని నిలదీశారు. కంటికి రెప్పలా కాపాడుతున్న వారిపై ఎందుకు అంత కక్ష అని, కిరాయి మూకలుగా పోలీసులను ట్రీట్ చేస్తున్నారని మండిపడ్డారు. రక్షక భటుల రక్షణ లేని రాక్షస పాలన ఈ రాష్ట్రంలో నడుస్తోందన్నారు."నేరస్తుడు పాలకుడు అయితే రేవంత్ పాలన లాగా ఉంటుందన్నారు.

'పోలీసు పాలన అంటారు.. మరి పోలీసుల మీద నిర్బంధం ప్రయోగిస్తే ఏమంటారు... రేవంత్ రెడ్డి పాలన అంటారు' అని ఎద్దేవా చేశారు. పోలీసులే రోడ్డు మీదకు రావటం చరిత్రలో మెదటసారి అని గుర్తుచేశారు. పండుగ, పెళ్లిళ్ల సీజన్ లో ఎవరైనా 144 సెక్షన్ పెడుతారా? అని నిలదీశారు. బట్టలు కొనొద్దు, ఫంక్షన్ షాపింగ్ చేయవద్దా? అని ప్రశ్నించారు. రజాకర్ రాజ్యం లెక్కనే రేవంత్ పాలన ఉందని దుయ్యబట్టారు. ప్రజలు అంటే రేవంత్ కు ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. అనాలోచిత తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. కంచెలు లేని పాలన అని ఆంక్షల పాలన తెచ్చారని ధ్వజమెత్తారు. వ్యతిరేక వస్తుంటే సమాధానం చెప్పలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రజలు అమాయకులు కాదన్నారు. అశోక్ నగర్ ను శోక నగర్ గా మార్చింది రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు.

"ఏ ఊరైనా పోదాం సన్నవడ్లు కొంటున్నారా? ఏ మూలన పత్తి కొన్నారా? వరంగల్, ఖమ్మం పత్తి మార్కెట్ పోదామా' అని సవాల్ చేశారు. మీడియాకు లీకులు ఇస్తూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. బండి సంజయ్ ఆయన స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తానా అంటే.. బండి సంజయ్ తందానా అంటున్నారని విమర్శలు చేశారు. బాధ్యత కలిగిన పదవీలో ఉండి బండి సంజయ్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హెూం శాఖ మీదే వాస్తవాలు తెల్సుకుని మాట్లాడాలని, బాధ్యత పదవిలో ఉంది అవాస్తవాలు మాట్లాడటం కరెక్టేనా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తరుపున బండి సంజయ్ వకాల్తా పుచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా కాదు, రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్నారని ఆరోపించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందా.. 'ఆర్ఎస్' బ్రదర్స్ ప్రభుత్వం నడుస్తోందా.. అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సహాయమంత్రిగా పనిచేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రజల సమస్యల గురించి ఏనాడు మాట్లాడడు... మేనిఫెస్టో గురించి మాట్లాడడు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ మంచి కోరుతాడన్నారు. రామన్నపేట సిమెంట్ ఫ్యాక్టరీ గురించిబీఆరెస్ కొట్లాడితే బీజేపీ ఎందుకు మౌనం అని ప్రశ్నించారు. పోలీసుల సమస్యలపై ఎందుకు మాట్లాడరన్నారు. రేవంత్ రెడ్డి అదిగో పులి అంటే, బండి సంజయ్ అదిగో తోక అంటున్నాడని దుయ్యబట్టారు. కేంద్రం నుంచి ఉపాధిహామీ నిధులు 1500కోట్లు, 15వ ఆర్థికసంఘం నుంచి 500కోట్లు, 300 కోట్లు నేషనల్ హెల్త్ మిషన్ నుంచి వచ్చాయని వాటిని దేనికి ఖర్చుపెట్టారని ప్రశ్నించారన్నారు. మూసీ విషయంలో నల్లగొండ రైతులతో రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.

# హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం



- యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం.
- హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము, మన కుటుంబం పోలీస్ కుటుంబం.
- హెూం గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే.

అక్షర విజేత సిద్దిపేట

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ హెూంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. మరియు రైన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు,

క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు/ ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు.

ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హెూంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మోర్తాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుల జన్మదిన వేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ జాతీయ రహదారి పక్కనే గల ప్రజా నిలయ భావన కార్యాలయం హాలులో, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు జన్మదిన వేడుకలను, కమ్మర్ పల్లి మోర్తాడ్ మండలాల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బూత్ పురం బద్దం మైపాల్, ఎండి నవీద్, జిల్లావ్వకఫ్ బోర్డు డైరెక్టర్ ఎండి నశీర్, కాంగ్రెస్ నాయకులు అర్షద్, సునీల్ యువసేన సీనియర్ నాయకులు వై.శ్రీ ఎలలా శ్రీనివాస్,మారోడి సురేష్, కడపటిరాజేశ్వర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, అంజద్,వైన్స్ లింగారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు జన్మదినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములను పూలమాలలు వేసి, సాల్వలు కప్పి, సన్మానించి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మరిన్ని జన్మదినోత్సవ వేడుకలను జరుపుకోవాలని, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో అందరితో కలిసి మెలిసిఅభివృద్ధి చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తూ, మరింత అభివృద్ధి చెందాలని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి పూజలు

**చీకటిని ప్రారద్రోలి వెలుగును ప్రసాదించెదే దీపావళి**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

అక్షర విజేత గజ్వేల్ :



దీపావళి లక్ష్మీదేవి పూజలు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రామకోటి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో చీకటి తొలగిపోయి వెలుగులు విరజిమ్మాలని కోరారు. మన జీవితాల్లో కష్టాలు, బాధలు అనే చీకటులను పారద్రోలి, సంతోషం, ఆనందం అనే వెలుగులు ఈ దీపావళి వల్ల రావాలన్నారు.

## ఇందిరమ్మ కమిటీలతో పజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :



ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఇళ్ళు పంచాలని ప్రభుత్వం చూస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఒక ప్రకటనలో ఆరోపించారు. నియోజకవర్గంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రజాక్షేత్రంలో నిర్ణయించాలి, 3500 ఇళ్ళతో పాటు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన గరిబోళ్ళకి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామని, ఇందిరమ్మ కమిటీలతో నిజమైన అర్హులైన గరిబోళ్ళని మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ పార్టీ, పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఒక్క ఇండ్లు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసి కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు తెరలేపిందని అన్నారు. మార్పు కావాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఒక్కటి కూడా దిక్కు లేదని అన్నారు. ఇప్పుడు తెలంగాణలో నిజమైన అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇండ్లు పంచె కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరాలేపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. తెలంగాణలో పేదోని సొంతింటి కల కలగానే మిగిలేలా చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల పేర్లను ఎంపిక చేస్తామంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో మరో ఉద్యమా న్ని చూడాల్సి వస్తుందని, బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రజాక్షేత్రంలో నిజమైన అర్హులను ఎంపిక చేయాలని, నియోజకవర్గనికి కాంగ్రెస్ ఇస్తానన్న 3500 ఇండ్లతో పాటు డబుల్ బెడ్ రూమ్ లను కూడా అర్హులైన వారికీ కేటాయించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో అర్హులందరితో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు.

## దీపావళి పండుగ జరుపుకున్న రామకోటి రామరాజు

అక్షర విజేత గజ్వేల్ :



దీపావళి పండుగను భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కుటుంబం సభ్యులతో గజ్వేల్ పట్టణంలో ఆనందంగా జరుపుకున్నారు. నరకసూరుణ్ణి వదించిన మరుసటి రోజు జరుపుకునే దీపావళి. ప్రతి ఒక్కరి జీవితం వెలుగులతో విరజిల్లాలని అయన ఆకాక్షించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు.సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను వికారాబాద్ మండలం మదనపల్లిలో అదనపు కలెక్టర్ సుధీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ..

గ్రామాల్లో సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు ఇంటి యజమానిని పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు.యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు.ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో వినయ్ కుమార్, సర్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కిరాక్ బాయ్స్ క్రికెట్ టీమ్ వికారాబాద్ లోగోను ఆవిష్కరించిన రమేష్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

క్రికెట్ ఆడటం వల్ల మానసికంగా శారీరకంగా చాలా ప్రయోజనాలు ఉంటాయని, ఆరోగ్యం కుడా పదిలంగా ఉంటుందని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ లో కిర్రాక్ బాయ్స్ లోగో ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, గతంలో నేను కూడా జిల్లా స్థాయి క్రికెట్ ఆడడం జరిగిందని గుర్తు చేశారు. కిరాక్ బాయ్స్ వికారాబాద్ వారికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, కిరాక్ బాయ్స్ పాల్గొన్నారు.

## ఉన్నతమైన సమాజ నిర్మాతలు గురువులు

**వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు**




అక్షరవిజేత, వికారాబాద్

ఉన్నతమైన సమాజ నిర్మాతలు గురువులని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. శుక్రవారం పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధారూర్ మండల కేంద్రం స్టార్ ఫంక్షన్ హాల్ లో ఎల్. ఎఫ్. ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎంపిపిఎస్ నాగసముందర్ మోహన్ రెడ్డి పదవి విరమణ అభినందన సభ కార్యక్రమానికి ప్రముఖులతో కలిసి హాజరై వడ్ల నందు మోహన్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ వైస్ చైర్మన్ రాజు నాయక్, ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షర విజేత, నందిపేట్ :



నందిపేట్ మండలంలోని తల్వేద గ్రామానికి చెందిన సంటోల్లా చంద్రవ్వకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 60వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు నందిపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిప్పెర సాయారెడ్డి, గంగయ్య, మాల్కయ్య గారి గంగారెడ్డి, మెండు శ్రీకాంత్, అరుణ్ గౌడ్, చోటు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

అక్షర విజేత వర్ధన్నపేట

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వేపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ విధి విధానాలను తెలిపారు.ప్రజల సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల వివరాలను ఈ సర్వేలో సేకరిస్తామని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.గ్రామ,మండల,జిల్లా స్థాయి అధికారులను ఎంపిక చేయాలని,సీఆర్పీ, గెస్ట్ టీచర్ల సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.నవంబరు 6 నుంచి సర్వే ప్రారంభించాలని,కుటుంబ సభ్యుల ఆధార్కార్డు, రేషన్కార్డు,ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.అధికార యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా చేపట్టాలని సూచించారు.జిల్లా అధికారి నుండి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పనిచేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు.సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక విద్య, ఆర్థిక ఉద్యోగ, రాజకీయ కుల అంశాలపై నిర్వహించే సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ నెల ఆరో తేదీ నుండి నిర్వహించే ఇంటింటి సర్వేకు అధికారులు సన్నద్ధం కావాలన్నారు.మండలాల వారీగా ఎంపీడీవోలు,తహాసీల్దార్లు ఎన్యుమరేటర్లను ఎంపిక చేసి వారి వివరాలను బ్లాక్ల వారీగా అందజేయాలన్నారు.డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఒక్కో ఎన్యూమరేటర్కు 150 కుటుంబాల బాధ్యత అప్పగించాలన్నారు.అన్ని కుటుంబాల డాటాను ఎన్యుమరేటర్లు సేకరించాలన్నారు.సర్వే చేసిన ఇళ్లకు స్టిక్కర్ అంటించాలన్నారు.సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య,ఆధార్,రేషన్ కార్డులు,భూముల సమగ్ర వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి,మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ వెంకటరమణ,తహసీల్దార్ విజయ్ సాగర్,ఎంపీఓ ధనలక్ష్మి,ఏఎస్ఓ రాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుధాకర్ కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించి సంతాపం తెలియజేశారు. మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుధాకర్ కుటుంబం అతి నిరుపేద కుటుంబం కావడంతో స్పందించి వెంటనే తాత్కాలికంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అందించాలని కమ్మర్ పల్లి మండల, నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు డబ్బును కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. దీంతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కమ్మర్ పల్లి మండల, నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సుధాకర్ కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సాయం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కమ్మర్ పల్లి మండల, నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు జై.డి శ్రీనివాస్, వెంకటేష్, సంజీవ్, రాకేష్ లు బాధిత కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు బౌద్ధదమ్మ దీపావళి జరుపుకోవాలి

అక్షర విజేత, మోర్తాడ్



ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు బౌద్ధ దమ్మ దీపావళి పండుగ వేడుకలను జరుపుకోవాలని ముహూర్తాలు మండల దళిత సంఘం నాయకులు కోరారు. దీపావళిని పురస్కరించుకొని మోర్తాడ్ గ్రామ జాతీయ రహదారి ప్రక్కనే గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ముందు దీపాలు వెలిగించి బౌద్ధదమ్మ దీపావళి పండుగ వేడుకలు మోర్తాడ్ మండల దళిత సంఘం నాయకులు నిర్వహించారు. అమావాస్య చీకటి దీపాలు వెలిగించి, చీకటిని పారదోలి చీకటి బతుకుల్లో పెరుగు వెలుగులు నింపేందుకు దీపాలు ప్రతి ఇంట్లో వెలిగించి బౌద్ధదమ్మ దీపావళి పండుగ జరుపుకోవడం వల్ల అందరికీ మంచి జరుగుతుందని బౌద్ధ ధర్మం చెబుతోంది. ఈ కార్యక్రమంలో దళిత మండల సంఘం నాయకులు మల్లూరి రాజారామ్, డి.బాబురావు, జాంబవ చమ్మక్, మామిడి గంగాధర్, పూల ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను సైతం వదలని దొంగలు

అక్షర విజేత వర్ధన్నపేట



దుకాణాలు, ఇళ్లలో చోరీలకు పాల్పడడమే కాకుండా దేవాలయాలను సైతం దొంగలు వదలకుండా చోరీలకు పాల్పడుతున్నారు.వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డీ చెరువు వద్ద ఉన్న దుర్గమ్మ ఆలయం, పెద్దమ్మ ఆలయాల్లో దొంగలు గురువారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు.హుండీలను ఎత్తుకెళ్లి పగులకొట్టి నగదు తీసుకోవడంతో పాటు అమ్మవారి మెడలో ఉన్న పుస్తెలతాడు,ముక్కుపుడకను దొంగిలించారు.అదేవిధంగా కోనారెడ్డి చెరువు సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లు వద్ద ఉన్న డబ్బా దుకాణంలో సైతం చోరీ చేశారు.విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించి,విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐలు చందర్ నాయక్,రాజు లు తెలిపారు.

## మాజీ ప్రధాని వర్ధంతివేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్ :

భారతదేశ ప్రజల కోసం, దేశం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన ఏకైక నేత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపల్లి జీవన్ రెడ్డి, టిపిసిసి కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషాలు కొనియాడారు. దివంగత నేత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జగిత్యాల్ పట్టణ కేంద్రంలో గల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినివాసం నుండి జీవన్ రెడ్డితోపాటు, టిపిసిసి డాక్టర్ షేక్ చాంద్ పాషా, కాంగ్రెస్ నాయకులు కాలినడకన పాదయాత్ర పాత బస్టాండ్ లో గల పాత బస్టాండ్ లో గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టిపిసిసి కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా, పలు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అట్టడుగు దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి, దేశానికి ఎనలేని సేవ చేసిన ఏకైక నేత నేత ఇందిరా గాంధీ అని వారు కొనియాడారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లేందుకు కృషిచేసిన ఏకైక నేత ఇందిరా గాంధీ అని అన్నారు. ఆమె చేసిన సేవలను మరచిపోలేనివని, ప్రతి ఒక్కరూ దివంగత నేత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని కోరారు.

## పెన్షన్ల పంపిణీలో బాధ్యతాయుతంగా సచివాలయ సిబ్బంది

**లబ్ధిదారుల ఇంటి ముంగిటకెళ్లి పెన్షన్లు పంపిణీ అభినందనీయం.**

**మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు,**

**మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు.**

అక్షరవిజేత మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటవ తారీకు లబ్ధిదారులైన పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది చే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అన్నమాట నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తుందని మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మరియు మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు పేర్కొన్నారు. మండలంలో సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మండలంలోని 17 గ్రామ సచివాలయాలలో6191 పింఛన్లు కుగాను 92శాతం లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని.. గత ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి వారి ద్వారా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని చెప్పుకొచ్చిన గత ప్రభుత్వ నాయకులకు వాలంటరీ వ్యవస్థ తో సంబంధం లేకుండా సచివాలయ సిబ్బందితో నేరుగా లబ్ధిదారులకు పెన్షన్లను ఒక్కరోజులో పంపిణీ చేసి చెప్పిన మాటలు నిలబెట్టుకున్న ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుంది అని ప్రజలకు మేలు చేసే దిశగా ప్రభుత్వం ప్రతి అడుగు ఆచితూచి వేస్తోందని వృద్ధుల పట్ల వికలాంగుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు భాద్యతాయుతంగా ఆలోచన చేసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రమాణ స్వీకారం అనంతరం అవ్వ తాతలకు పెన్షన్ పెంపు చేయడం జరిగింది. గత ప్రభుత్వం వారికి అందిస్తున్న పెన్షన్లు సరిపోవని వారి బాధలు చూసి ఇదివరకు ఎన్నడూ లేని అంత అధికమొత్తంలో వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 చొప్పున పెన్షన్ పెంపు చేసి ఇంటికి పెద్ద కొడుకులా వ్యవహరిస్తూ అవ్వ తాతల మోహాల్లో చిరునవ్వును చూసి మురిసిపోయే వ్యక్తిత్వం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి పుష్కలంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.

# తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే



- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఇళ్ల జాబితా రూపకల్పన ప్రక్రియ పరిశీలన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవగా, జిల్లా పాలనాధికారి క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. బోధన్ మున్సిపల్ పట్టణంలోని రాకాసిపేట్ తో పాటు లంగ్డాపూర్ గ్రామంలో అధికారులు, సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలన జరిపారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 06 వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ విఠల్ తదితరులు ఉన్నారు.

# మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి



- కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం
  నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్
- మహిళల, పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలి.
- ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి.
- నీతి నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి.

**అక్షర విజేత సిద్దిపేట**

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి అధికారి నీతి నిజాయితీగా విధులు నిర్వహించే ప్రజల మన్ననలు పొందాలని సూచించారు,గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి, విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి, ప్రతిరోజు ఉదయం సాయంత్రం మరియు సంతలు జరిగే రోజున తప్పకుండా యూనిఫాంలో ప్రజలకు కనబడాలి, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి, హుస్నాబాద్ పట్టణం చేర్యాల పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల పిల్లల రక్షణకు షీ టీమ్స్ ప్రోగ్రాంలో అధికారులు తప్పకుండా పాల్గొని అవగాహన కల్పించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలను సందర్శించే విధంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ రెడీ చేసుకోవాలని సూచించారు. బెల్ట్ షాపులపై నిఘా పెంచాలి, పోక్సో క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులలో సత్వరమే స్పందించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీస్ సింగ్ లో భాగంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రతిరోజు మానిటర్ చేసి పనిచేయని సీసీ కెమెరాలు వారం రోజులలో రిపేర్ చేయించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో ఏ రోజు డాటా ఆరోజు అప్లోడ్ చేయాలని పెండింగ్ పెట్టవద్దని సూచించారు. తరచుగా బెల్ట్ షాప్ నిర్వహించే వారిని బైండోవర్ చేయాలని సూచించారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలు, జరుగు ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వాటిపై నిఘా పెట్టి సహమూలంగా నిర్మూలించాలని సూచించారు. బ్లాక్ స్పోర్ట్స్ హాట్స్పాట్ ను తరచుగా సందర్శించాలని తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించని అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు మహేష్, రాజు, విజయ్ భాస్కర్, షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.



# బోధన్ ఏటీసీ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. బోధన్నా పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయం నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు కేవలం బేస్ లెవెల్ వరకే నిర్మాణం పనులు జరగడాన్ని గమనించిన కలెక్టర్, పనుల్లో జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. వర్షపు జలాలు నిలిచి ఉండడంతో పనులు చేపట్టలేకపోయామని, ఇకపై వేగంగా పనులు చేపట్టి వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామని నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఐ.టీ.సీలలో తరగతులు నేటి నుండి ప్రారంభం అయినందున భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా, సొంత భవనాలు అందుబాటులోకి వచ్చే లోపు ప్రత్యామ్నాయంగా ఐ.టీ.ఐలలో ఏ.టీ.సీ తరగతులను నిర్వహించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులకు శిక్షణ కోసం కేటాయించబడిన యంత్రసామాగ్రి, ఇతర మెటీరియల్ పూర్తి స్థాయిలో వినియోగం అయ్యేలా చూడాలన్నారు. నాణ్యతతో యుద్ధప్రాతిపదికన భవన నిర్మాణ పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ విఠల్, వైస్ ప్రిన్సిపాల్ సరోజినీదేవి తదితరులు ఉన్నారు.

# మంత్రి ఆనం చేతుల మీదుగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**అక్షరవిజేత,ఆత్మకూరు/నెల్లూరు బ్యూరో :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆత్మకూరు సాయిబాబా గుడి అంబేద్కర్ భవన్ సెంటర్ నందు దీపం పథక లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు, దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందిన ప్రతి ఒక్కరికి సమస్తరానికి మూడు సిలిండర్ల చొప్పున ఉచిత గ్యాస్ సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని అందుకుగాను బుక్ చేసుకున్న చెమట గ్యాస్ డెలివరీ అయిన రోజు నుండి రెండు రోజుల వ్యవధిలో అరుణ యొక్క బ్యాంక్ అకౌంట్ నందు నగదు జమ అవుతుందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నెరవేర్చిన సీఎం నారా చంద్రబాబునాయుడు కి ప్రజలందరూ ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని,తాళ్లూరి గిరినాయుడు, ఆనం కైవల్యా రెడ్డి,ఆనం రంగమయూర్ రెడ్డి,ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, చల్లా రవికుమార్, పులిమి శైలజా రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలుమరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా లక్ష పుష్పర్చానానికి పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి



**అక్షర విజేత మంత్రాలయం,**

కార్తీక మాసం మొదటి రోజున ప్రముఖ పుణ్య క్షేత్రం ఉరుకుంద గ్రామములో వెలసిన నరసింహ స్వామి దేవాలయ ఈఓ విజయరాజు, వేద పండితుల ఆహ్వానం మేరకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు వారి సతీమణి యశోదమ్మ,వారి సోదరులు రఘునాథ్ రెడ్డి సతీమణి చంద్రిక,రామకృష్ణ రెడ్డి సతీమణి భారతి,తనయులు రాకేష్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కౌతాళం మండల అధ్యక్షులు చూడి ఉలిగయ్య,తనయులు సతీష్ నాయుడు,సురేష్ నాయుడు పాల్గొన్నారు.దేవాలయం ఈఓ విజయ రాజు, ఆలయ వేద పండితులు దేవాలయ ఆచారాలతో వాయిద్య మేళాలు మరియు మంత్రాలతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో,ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని సర్వేజనా సుఖినోభవంతు అంటూ 'లక్ష పుష్పర్చానా' పూజ నిర్వహించారు.. అనంతరం ఆలయ అభివృద్ధి,నిర్మాణాలను పరిశీలించారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు హాల్వి సిద్దప్ప, రామలింగ, నరసన్న, ఈరన్న,పట్టాభి,లక్కే గోవిందు,పోతులయ్య,ఉసెని, అయ్యప్ప,మహాదేవ నాయుడు, నరసప్ప, ఉశేనీ,మల్లయ్య,గంగాధర్, రచ్చుమర్రి శివ, వీరేష్, పాల్గొన్నారు.



# ఆర్థిక, కుల వివక్షత తొలిగి అందరం సమానమే కేఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం**



తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, తలపెట్టిన కుల గణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా అధికార యంత్రాంగానికి సహకరించాలని కేఎల్ఆర్ కోరారు.ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్న కుల గణన సర్వే 30 నాటికి పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ఆశాభావం వ్యక్తం చేశారు.దేశ అభివృద్ధి ఫలాలు పేద వర్గాలకు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందేలా కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు కిచ్చెన్నగారు.భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ, చెప్పినట్టు అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే కుల గణన సర్వే అవసరమని లక్ష్మారెడ్డి,తెలిపారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టబోయే ఈ సర్వేపై విపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా... మేధావులు, సామాజిక వేత్తలు, కుల సంఘాల పెద్దలు సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కోరారు.

# సిద్దిపేట డీఎంహెచ్ఐగా పల్వాన్ కుమార్ బాధ్యతలు

**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డా.పల్వాన్ కుమార్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పల్వన్ కుమార్ వికారాబాద్ నుంచి సిద్దిపేట డీఎంహెచ్ఐగా బదిలపై వచ్చారు. అనంతరం జిల్లా కార్యాలయ సిబ్బంది పరిచయం, జిల్లా కార్యాలయంలోని డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## పిల్లలకు, మహిళలకు సేవ చేయటంలోనే అసలైన సంతృప్తి: బీపీ నాయక్

**అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా, సీలింగ్ ఫ్యాన్ వితరణ.**

అక్షర విజేత తల్లాడ:




మండల కేంద్రంలోని ఓ అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ ను వితరణగా ఇచ్చిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. గత 20 సంవత్సరాలుగా నడుపుతున్న అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఉక్కపోతతో పిల్లలు, ఇక్కడికి వచ్చే గర్భిణీలు, బాలింతలు బాగా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఉందా అని అడిగారు, దీనికి నిర్వాహకులు విద్యుత్ సరఫరా కూడా లేదు చెప్పారు. 48 గంటల్లో మీ అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ తిరుగుతుంది అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే రెండు రోజుల వ్యవధిలో ఆ అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరాతో పాటు, ఫ్యాన్ ను అమర్చి వారికి కానుకగా ఇచ్చారని అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, మహిళలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, సహాయకురాలు, మహిళలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో పేకాట



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

రైస్ మిల్లులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం సాయంత్రం దాడి చేశారు. లింగారెడ్డి రైస్ మిల్లులో పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడంతో ఇంచార్జ్ సీపీ సిందూ శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. 10 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని 1లక్ష 14వేల 500 నగదు, 10 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన పేకాటరాయుళ్లను వర్ని పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

## విద్యుత్ఘాతం తో రైతన్న మృతి

అక్షర విజేత మామడ



బుధవారం రోజున మామడ గ్రామానికి చెందిన రెడ్డి చిన్న భీమన్న (46) గ్రామ శివారులో గల తన పసుపు పంటకు నీరు పెట్టుటకు వెళ్లి తోటలో నీరు చివరి వరకు పారిందోలేదోనని కలియతిరుగుతూ వుండగా తోటలో గల కరెంట్ వైరు ప్రమాదవశాత్తూ తన ఎడమ చేయికి తగల షాక్ తగలడంతో మరణించినాడు. ఎంత రాత్రయిన భీమన్న ఇంకా ఇంటికి రాకపోవడం తో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తోట లోకి వెళ్లి చూడగా విగతజీవుడై పడి ఉన్న భీమన్న మృతదేహం కనిపించింది.అందరితో కలుగోలు గా వుండి మర్యాదగా నడుచుకునే కష్టజీవి భీమన్న అకాలమృతి మరణం చెందడం వలన గ్రామస్తులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎస్ఐ.సందీప్ కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

## చారకొండ మండలంలో ఘనంగా జరుపుకున్న దీపావళి

అక్షరవిజేత,చారకొండ:



చారకొండ మండలంలోని గ్రామాలలో దీపావళి పర్వదినాన్ని ప్రజలుఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం గ్రామాలలో జాతి,కుల,మతా వర్గ భేదాలు లేకుండా జరుపుకునే భారతీయజాతీయ ఏకైక పండుగ దీపావళి.గ్రామాలలో ఇంటిలోవిద్యుత్కాంతులతో, దీపాలవెలుగులతో,లక్ష్మీదేవికిపూజలు, నోముల శుభకార్యాలు టపాసులతోఘనంగాజరుపుకున్నారు .చీకటినిప్రాల్లదోలుతూ వెలుగులునింపేదీపవళి, విజయానికిప్రతీకగాదీపావళిపండుగ ఘనంగాజరుపుకున్నారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

అక్షర విజేత గజ్వేల్:



మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామానికి చెందిన డోకూరి సుగుణమ్మ,నర్సరెడ్డి యొక్క కుమారుడు బుచ్చిరెడ్డి వయస్సు(38) సంవత్సరాలు గ్రామ శివారులో అనుమానాస్పదంగా మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు.కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల్లోకి వెళ్ళగా గురువారం రోజున రాత్రి 10 గంటల సమయానికి ఇంట్లో నుండి చిన్న పని మీద బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడని,బయటకు వెళ్లి శుక్రవారం ఉదయం 6 గంటల వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు గ్రామ సరిహద్దుల్లో వెతికిన అగుపించకపోయేసరికి ఇట్టి విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు.కుటుంబ సభ్యులతో సహా గ్రామస్తులు కూడా బుచ్చిరెడ్డి గురించి వివిధ పద్ధతుల్లో ఆరా తీశారు.నరసన్నపేట గ్రామానికి చెందిన జుర్రు ఐలయ్య శుక్రవారం ఉదయం 9 గంటలకు వరుసకు మనుమడైన అనిల్ రెడ్డికి ఫోన్ చేసి మీ మామ నరసన్నపేట నుండి గణేష్ పల్లికి వెళ్లే దారిలో అనుమానాస్పద స్థితిలో పడి ఉన్నాడని సమాచారం ఇచ్చారు.కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెళ్లి చూసేసరికి అనుమానాస్పద స్థితి ప్రదేశంలో పడి చనిపోయి ఉన్న బుచ్చిరెడ్డిని చూసేసరికి ఒక్కసారిగా గ్రామ ప్రజలలో భయభ్రాంతులకు గురయ్యారు.మృతికి గల కారణాలు ఇన్వెస్టిగేషన్ చేసి చెపుతామని స్థానిక ఎస్సై దామోదర్ కుటుంబ సభ్యులకు వెల్లడించారు.

## సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఎక్తా దివాస్ నిర్వాహణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా భారత దేశ ప్రభుత్వ పిలుపుమేరకు రాష్ట్రీయ ఎక్తా దివాస్ కార్యాక్రమం నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూ శర్మ ఆదేశానుసారంగా అదనపు పోలీస్ కమీషనర్(అడ్మిన్) ఆర్.కోటేశ్వర రావు, అదనపు పోలీస్ కమీషనర్ (ఎఆర్) శంకర్ నాయక్ ఆద్వర్యంలో "జాతీయ ఐక్యత దినోత్సవం" కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్, పోలీస్ సిబ్బందితో "ప్రతిజ్ఞ" చేయించడం జరిగింది. అనంతరం అదనపు పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని "రాష్ట్రీయ ఏక్తా దివస్" జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ సమగ్రత (ఐక్యత) కొరకు కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తిగా, భారత దేశంలో గల అన్ని సంస్థానాలను విలీనం చేయటంలో ఎంతో కీలక పాత్ర పోషించారు. ఇతనికి ఉక్కుమనిషి అని పేరుగలదన్నారు. తదుపరి పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో ట్రాఫిక్ ఎసిపి నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ సతీష్ కుమార్ (అడ్మిన్), తిరుపతి (ఎమ్.టి.ఓ), శ్రీనివాస్ (వెల్ఫేర్), ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, ఐటి కోర్ టీమ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ధ్యేయం



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో మత్స్యకార సంఘం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల చాప పిల్లలను ఇల్లంద గ్రామ ఊర చెరువులో పోయడం జరిగింది అనంతరంలి వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ:వర్ధన్నపేట మండలం లోని అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేఆర్ నాగరాజు కృషి చేస్తున్నాడని స్పష్టం చేశారు ఇందులో భాగంగా చెరువులో చాప పిల్లలను ఉచితంగా అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. దీని ద్వారా మత్స్యకారుల జీవన భృతి పెరిగి సంతోషంగా ఉండాలని అదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. అన్ని కులాలకు సముచిత స్థానాన్ని అందించడంలో భాగంగా కాంగ్రెస్ పథకాలు తీసుకొస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్, సుంకరి సాంబయ్య మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి, వట్టేపల్లి సుభాసు, సుంకరి బిక్షపతి, సోడియం నాగయ్య, గుర్రపు ఉప్పలయ్య, కుమ్మం రాములు, పిట్టల ప్రభాకర్, పలబోయిన సదానందం, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, సుంకరి సంపత్, నిమ్మనబోయిన పైడి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు క్షౌర వృత్తి పెటెంట్ జిఓ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వాలకి పంపాలి

- **చచ్చిబతుకుతున్న కులవృత్తులను కాపాడాలి.**
- **నాయిబ్రాహ్మణసేవాసంఘం సిద్దిపేటజిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్.**

అక్షర విజేత సిద్దిపేట

నాయిబ్రాహ్మణుల చేజారుతున్న క్షౌరవృత్తికి వృత్తి హక్కు జీఓని పెటెంట్ని నాయిబ్రాహ్మణులకు ఉండాలనే తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ద్వార కేంద్ర ప్రభుత్వానికి యుద్ధప్రతిపాదనగ పంపించి చచ్చి బతుకుతున్న కులవృత్తులను కాపాడాలని నాయిబ్రాహ్మణ సేవాసంఘం సిద్దిపేటజిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో యాదనరేందర్ మాట్లాడుతు భారతదేశాన్ని ఏలుతున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన కార్యక్రమం సందర్భంగా బ్రాహ్మణ భావాజాలంతో నాయి బ్రాహ్మణ అని పిలవలేకపోతున్నా ప్రజలు మనల్ని మంగళ్ళ గానే చూస్తున్న ప్రజలు మరి ఈనాడు భారతదేశంలో ఉన్న మంగలి కులస్తులకు అందరికీ కూడా చాలా గర్వకారణంగా భావిస్తున్న.

నా జాతి సోదర సోదరీమణులారా మరి ఈనాడు కేంద్రంలో పరిపాలిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పోస్టల్ తపాలాలో మన కుల లోగో అనగా క్షౌరవృత్తి,క్షురకుడు కష్టమరుకు గడ్డం గీస్తున్న మన కుల లోగోను ఆవిష్కరించినందుకు గర్వపడుతున్న నాజాతి ప్రజల్లారా మరి ఈనాడు వేల వందల సంవత్సరాల నుండి ఏదైతే మన కులవృత్తి క్షురకుడుగా వాయిద్య కళాకారుడుగా ఆయుర్వేదికుడిగా మంత్రసానిగా రాజరిక వ్యవస్థలో రాజుల దగ్గర వేగులుగా ఉన్న మనము ఈనాడు ఐదు వృత్తుల్లో మూడు వృత్తులు కనుమరుగయ్యాయి మరి అక్కడక్కడ నాటు వైద్యుడిగా వైద్యరాళ్ళుగా మంత్రసానులుగా ఉన్నా కూడా ప్రభుత్వం నుండి తగు గుర్తింపు లేదు. మరి రాజులు వెళ్లారు రాజరికలు అంతమయ్యాయి వేగులుగా మన వృత్తి కూడా కనుమరుగయ్యి ఈనాడు సిబిఐ సిఐడిలుగా పోలీస్ సిబ్బంది వ్యవహరిస్తున్నారు మరి ఇవన్నీ పోయి మిగిలిన వాయిద్య వృత్తి అయితే తెలంగాణ రాష్ట్రంలో మరీ దారుణం మన కుల వృత్తి అయిన వాయిద్య వృత్తిలో చాలా తక్కువగా మనవాళ్లు కొనసాగుతున్నారు.

మరి ఆంధ్రప్రదేశ్ లో అయితే వాయిద్య కళాకారులు ఉన్న తగు గుర్తింపు లభించడం లేదు మరి ఇరు రాష్ట్రాల్లోనే కాక జాతీయస్థాయిలో క్షురకులుగా మన కుల సంఘాలు కొనసాగుతూ వస్తున్నారు. మరి ఈ వృత్తిలో కూడా కార్పొరేట్ హైటెక్ బార్బర్ సెలూన్స్ వచ్చి మనం చచ్చి బతుకుతున్నం. వేల వందల సంవత్సరాల నుండి కులవృత్తి మానకురా మరవకురా అని మన ముత్తాతలు తాతలు, తండ్రులు మనము ఈ వృత్తినే నమ్ముకొని మన కుటుంబాన్ని పోషించుకుంటే ఈనాడు ఈ వృత్తిని కాపాడుకోవడానికి వందల రోజులు బార్బర్ సెలూన్ షాపులు స్వచ్ఛందంగా బంద్ చేసుకొని రోడ్లమీదకు వచ్చి నిరాహార దీక్షలు నిరసనలు ధర్నాలు అన్ని కూడా మన కుటుంబం అంతా కూడా రోడ్డు మీదకు వచ్చి బాధపడుతున్న ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి మన కుల సంఘాల మీద కానీ మన మీద కానీ మన వృత్తిమీద గాని మన బ్రతుకు మీద గాని మన కుటుంబం మీద గాని కొంచెం అన్న దయ ఉన్నదా కేవలం ఓట్ బ్యాంక్ ఓటర్లగానే మనల్ని చూస్తున్నారు.

తప్ప ఈ ప్రపంచానికి నాగరికత నేర్పిన మనిషిని అందంగా తీర్చిదిద్దిన మనిషికి ఎటువంటి రోగం వచ్చిన ఆ రోగానికి తగు నాటు వైద్యునిగా వైద్యరాలుగా ఆ మనిషికి రోగం నయం చేసిన ఈనాడు అంటే ఎంబిబిఎస్ ఎఫ్ఆర్సిఎస్ అని కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్ పెట్టి చిన్న రోగానికి పెద్ద రేట్లు వసూలు చేస్తున్నారు మరి వేల వందల సంవత్సరాల నుండి మనిషిని కి ఉచితంగా వైద్యం అందించిన మన జాతిని ఈనాడు అవహేళనగా చూస్తున్నారు మరి ఈనాడు ఎంబిబిఎస్ గెనకాలజిస్ట్ డాక్టర్లు సర్జరీ చేసి పుట్టిన బిడ్డకు బయటికి తీస్తున్నారు మరి ఆనాడు మంత్రసానిగా మన కుల ఆడబిడ్డలు ప్రతి గ్రామానికి ఒక మంగలి మంత్రసానిగా బిడ్డ అడ్డం తిరిగిన బిడ్డ మెడలో పేగుబడిన సున్నాయసంగా అక్క నేర్పు సహనం ఓర్పు ఎనర్జీ ఆలోచన విధానం ఇటువంటి కత్తిపోటు లేకుండా ఎటువంటి పుట్టు లేకుండా పుట్టేటువంటి బిడ్డని ఆరోగ్యంగా బయటికి తీసి నైపుణ్యత మరి మన జాతి ఆడబిడ్డలు కి ఈ యొక్క భారతదేశం ఎంతో రుణపడి ఉంది.

మరి ఇటువంటి తరుణంలో మనకున్న రెండు వృత్తులైన మనకు మిగులుతున్నాయా అంటే అవి కూడా ఇతను ప్రవేశించి మన కడుపు కొడుతున్నారు మరి సోదర సోదరీమణులారా మన జాతికి సంబంధించినటువంటి మన ఆత్మగౌరానికి సంబంధించినటువంటి మన క్షోరవృత్తిని కాపాడుకోవాలని ఈ వృత్తికి వేల సంవత్సరాల నుండి వృత్తి మాది ఈ వృత్తి మీద హక్కు మనకి ఉండడం కోసం పోరాడుతున్న సోదర సోదరీమణులకు అందరికి కూడా మరొకసారి హృదయపూర్వక మరి ఈనాడు నరేంద్ర మోడీ లోగో ఉన్నటువంటి క్షురవృత్తి పోస్టల్ ఆవిష్కరించాలని తెరవబడుతున్న.



ఇదే వృత్తి మనకు దూరం అవుతున్నాదని బాధపడుతున్నాం కనుక జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో డివిజన్ స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఉన్న మన సోదర సోదరీమణులు అందరూ కూడా ఏకమై స్వచ్ఛందంగా ఎవరి ప్రాంతంలో వారు పిల్లలు పెద్దలు ఇతర వృత్తుల్లో ఉన్నటువంటి మన కుల సంఘాలు అందరూ ఏకమై నిరసన తెలుపుతూ క్షోరవృత్తి మాదే ఈ వృత్తి మీద హక్కు మాదే అని ఈ వృత్తికి ప్రత్యేకమైనటువంటి హక్కు రక్షణ చట్టం (పెటెంట్ జి ఓ) మాకే కల్పించాలి అని పోరాడాలని దీనికి కింద రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నటువంటి నాయకులు సర్పంచ్ నుండి ఎమ్మెల్యే ఎంపీ ప్రధానమంత్రికి రాష్ట్రపతి వరకు అందరికీ తెలియజేయవలసినటువంటి.

బాధ్యత మన వృత్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉంది ఇదేగాక రాజ్యాంగం ప్రకారం బాబా సాహెబ్ అంబేద్కర్ మనకంటూ విద్య ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో మన జనా నిష్పత్తి ప్రకారం మనకి వాటా రావాలని పరితపించారు మరి ఆ వాటా సాగించుకోవడానికి కూడా మరి అందరం ఏకమవలసినటువంటి అవసరం ఉన్నది ప్రాంతాలకతీతంగా వ్యక్తీయులకతీతంగా కుల సంఘాలకు అతీతంగా అందరము ఏకమై మన హక్కును మనం సాధించుకోవాలి. మన తోటి కలిసి వచ్చే బహుజనమిత్రులు కలుపుకొని మన పోరాటాన్ని కొనసాగించాల్సినటువంటి అవసరం ఆసన్నమైనది జాతీయస్థాయిలో మనమంతా ఒకరోజు ఒకే వృత్తి ఈ వృత్తికి వారసుల మేమే ఈ పోరాటం మాదే ఈ వృత్తి మీద హక్కు మాదే మని సంకల్పాన్ని మొదలు పెట్టాలి కోరుకుంటున్నాను.ఇట్లు కొత్వాల్ యాదనరేందర్, నాయిబ్రాహ్మణసేవాసంఘం, సిద్దిపేటజిల్లా అధ్యక్షులు,

# మాదిగ,మాదిగ ఉప కులాల సమ్మేళన సదస్సును జయప్రదం చేయాలి





**అక్షర విజేత వర్ధన్నపేట**

మాదిగల,మాదిగ ఉపకులాల ఐక్య సమ్మేళన సదస్సును విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు పుట్ట రవి మాదిగ,మిద్దపాక రవీందర్ మాదిగ,జంగిలి బాబు మాదిగ,జన్ను రాములు మాదిగ,వంగాల రవీందర్ మాదిగ,జన్ను నరసయ్య మాదిగ,మాసాని యాకోబు మాదిగ,చినపాక శ్రీనివాస్ మాదిగ,బొట్ల మధు మాదిగ,వల్లందాసు కుమార్ మాదిగ,వల్లందాసు వెంకన్న మాదిగలు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్ సమీపంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాదిగ జేఏసీ సమావేశం బిర్రు మహేందర్ మాదిగ సభ అధ్యక్షత నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ జేఏసీ నాయకులు పుట్ట రవి మాదిగ,మిద్దపాక రవీందర్ మాదిగ, జంగిలి బాబు మాదిగ,జన్ను రాములు మాదిగ, వంగాల రవీందర్ మాదిగ,జన్ను నరసయ్య మాదిగ,మాసాని యాకోబు మాదిగ,చినపాక శ్రీనివాస్ మాదిగ,బొట్ల మధు మాదిగ,వల్లందాసు కుమార్ మాదిగ,వల్లందాసు వెంకన్న మాదిగలు హాజరై మాట్లాడారు.ఈనెల 4వ తారీఖున హసన్ పర్తి మండల కేంద్రంలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మాదిగల,మాదిగ ఉపకులాల ఐక్య సమ్మేళన సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఒక మాల కులానికి వత్తాసు పలుకుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఏడుగురుతో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఎస్సీల వర్గీకరణను వ్యతిరేకిస్తూ తిరుగుతుంటే వర్ధన్నపేట నియోజకవర్గం మాదిగలు మాదిగ ఉపకులాలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.మాదిగ,మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ, బొక్కల నారాయణ మాదిగ,ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కనకయ్య మాదిగ,దెబ్బట నరసయ్య మాదిగ,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జీడి గట్టయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ,మంద వెంకన్న మాదిగ,మారపల్లి ఎల్లయ్య మాదిగ,కంజర్ల మహేష్ మాదిగ,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత అశోక్ మాదిగ,అయినవోలు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు త్వరలో ఇంజినీరింగ్ కళాశాల



**-తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటుకు సీఎం సుముఖం**

**-ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సూత్రప్రాయంగా అంగీకరించారని, ఈ మేరకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సీఎంకు నివేదించారని ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇంజినీరింగ్ కళాశాలతో పాటు వర్సిటీ అభివృద్ధికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని భూపతిరెడ్డికి సీఎం మాటిచ్చారన్నారు. అలాగే మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ యూనివర్సిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో పలు విశ్వవిద్యాలయాన్ని స్థాపించిందని, అందులో భాగంగానే రాష్ట్రం పేరు మీదుగా నిజామాబాద్ జిల్లాకు తెలంగాణ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం మంజూరు చేసిందన్నారు. 2014 వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వ విద్యాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని, ఆ తరువాత తొమ్మిదేళ్లపాటు యూనివర్సిటీని పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీ వ్యవహారాలు ఆగమయ్యాయని, వీసీలు విశ్వ విద్యాలయ ప్రతిష్టను బజారుకీడ్చారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీపరుడైన వ్యక్తిని వీసీగా నియమించిందని, ఆయన విశ్వవిద్యాలయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని, అలాగే రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కూడా విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన విద్యార్థులు విశ్వవిద్యాలయ అభివృద్ధిపై ఆందోళన చెందొద్దని ఆయన కోరారు. విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల తో పాటు మరో బాలికల వసతి గృహం, కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టడంతో పాటు స్పోర్ట్స్ బోర్డ్, ఆడిటోరియం తదితర వాటిని వీలైనంత త్వరగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా కమిటీ తరఫున తాము కూడా ఎన్నోసార్లు విశ్వవిద్యాలయంలో సమస్యలపై పోరాడమని విశ్వవిద్యాలయ సమస్యలపై తమకు పూర్తి అవగాహన ఉందన్నారు. వర్సిటీ సమస్యలను ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. వర్సిటీని అభివృద్ధి చేస్తామని మాట కూడా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా నాయకులు నిఖిల్ రెడ్డి, శివ, నరందీప్ చింటు, హరీశ్, శ్రావణ్, సృజన్, ధనుష్, ప్రదీప్ చింటు, రేవంత్ యాదవ్, మదన్ యాదవ్, విష్ణు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 4న చలో హైదరాబాద్ కార్యక్రమం

## విజయవంతం చేద్దాం జిల్లా అధ్యక్షులు నరసింహులు

**అక్షర విజేత మోమిన్ పేట**




మన మీసేవ వ్యవస్థ ప్రారంభమై 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నవంబర్ 4వ తేదీన మీ సేవ నిర్వాహకుల ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేసుకుంటున్నాము. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులులను ఆహ్వానించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మీసేవ మిత్రులందరు పాల్గొని 13 సంవత్సరాలుగా ఎదుర్కొ%శీ%టున్న ఆటుపోట్లు, నూతన సర్వీసులు, కమిషన్ల పెంపుదల,మీసేవ నిర్వాహకుల సంక్షేమం మరియు భద్రత తదితర సమస్యల పట్ల మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి హామీలను నెరవేర్చుకుందామని పిలుపునిస్తున్నాము. కావున ప్రతి ఒక్క మీసేవ మిత్రుడు వారి ఆపరేటర్లు, వారి కుటుంబ సభ్యులతో తప్పకుండా హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ మీసేవ ఫెడరేషన్ తరపున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా యూనియన్ నాయకులు జి రాములు %ఎ ం% ప్రసాద్ డి మొగలయ్య గులాం రసూల్ ప్రవీణ్ అమర్ మీసేవ ఆపరేటర్స్ అధిక సంఖ్యలో పాల్గొని నవంబర్ 4న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడమైనది

## ఇల్లు జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

**అక్షరవిజేత,చారకొండ:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేను ఎన్యూమారేటర్ లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.శుక్రవారం చారకొండ మండల కేంద్రంలో ఇంటింటి సర్వేలో భాగంగా ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్ పరిశీలించారు. సర్వేను ఈనెల 6 నుండి చేస్తారని,సిబ్బంది గ్రామాలలో ప్రతి ఇంటికి సర్వే స్టిక్కర్ వేయాలని,అదేవిధంగా తప్పనిసరి కుటుంబ యజమాని పేరు,ఫోన్ నెంబర్ తప్పనిసరి సర్వేలో పొందపరచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజుకు

## కృతజ్ఞతలు తెలిపిన నల్లబెల్లి గ్రామస్థులు



**అక్షర విజేత వర్ధన్నపేట**

బీ.టి డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంజూరు చేయడం పట్ల నల్లబెల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం మండలంలోని నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ను హన్మకొండ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నల్లబెల్లి గ్రామంలో బి.టి రోడ్డు వడ్లకొండ నుండి నల్లబెల్లి పెద్ద రైస్ మిల్లు వరకే పనులు జరుగుతుండగా,ఇది గమనించిన నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్థులు గత 15 రోజుల క్రితం వర్ధన్నపేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు ను కలిసి నల్లబెల్లి గ్రామ పెద్ద రైస్ మిల్లు దగ్గర నుండి అదనంగా నల్లబెల్లి క్రాస్ రోడ్ వరకు బి.టి డబుల్ రోడ్ కావాలని కోరినట్లు తెలిపారు. గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే నాగరాజు విషయాన్ని సమగ్రంగా పరిశీలించి 1.80 లక్షలతో బి.టి రోడ్డును మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.బీ.టి డబుల్ రోడ్డు మంజూరు పట్ల నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజుకు పుష్ప గుచ్చం అందజేసి,శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాటికాయల దిలీప్,బిర్రు రాజు,జక్కి గోపాల్,జన్నపురెడ్డి సంపత్ రెడ్డి,గిరగాని యాదగిరి, బిర్రు యాకయ్య,బిర్రు భాస్కర్,బిర్రు బాబు,పెద్ద యాకయ్య,బిర్రు చంద్రయ్య,తాటికాయల నాగరాజు,మహమ్మద్ హబీబ్,సోమల్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి

## రోహిత్‌కు జన్మదిన పాటల సీడిని ప్రజెంటేషన్!!




**అక్షర విజేత శివంపేట.**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా కొడకంచి శివ ప్రసాద్ గౌడ్ సిడి రూపంలో జన్మదిన పాటల సీడిని ప్రెసెంటేషన్ చేశారు. అనంతరం సీడి ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివప్రసాద్ గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనంపల్లి రోహిత్ జన్మదిన పాటల సీడిని మైనంపల్లి హనుమంతరావు విని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్ నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ సూర్యం చౌహన్,యువ నాయకులు కొడకంచి గణేష్ గౌడ్, ముద్దగల నర్సింలు, యూత్ నాయకులు భరత్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, జంగం చిన్న, చింటూ, నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన

## చిన్నకోడూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు



**అక్షర విజేత సిద్దిపేట**

శుక్రవారం రోజు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా తో చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, %ంఎ% సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, ఎస్ సి సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కస్తూరిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటలో 116 కేసులలో

## 597 మంది నుండి 11,47,240 స్వాదీనం

**-పోలీస్ కమిషనర్ సిందూ శర్మ**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్ లో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 31 నుండి నవంబర్ 1 ఉదయం 11 గంటల వరకు పేకాట ఆడుతున్న వారిని ఈ దిగువ తెలిపిన విధంగా డివిజన్ల వారిగా కేసులు నమోదు చేయడం జరిగిందిపోలీస్ కమిషనర్ సిందూ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 116 కేసులు నమోదు చేయడంతో పాటుగా మొత్తం రూ.11,47,240/- స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు 1) నిజామాబాద్ డివిజన్ లో మొత్తం కేసుల సంఖ్య:53, మొత్తం 267 మంది , మొత్తం రూపాయలు 5,03,570, 2) ఆర్మూర్ డివిజన్ లో మొత్తం కేసులు 26, మొత్తం 138 మంది మొత్తం రూపాయలు 2,85,570, 3) బోధన్ డివిజన్ లో మొత్తం కేసులు 37, మొత్తం 192 మంది మొత్తం రూపాయలు 3,58,100, మూడు డివిజన్ లు కలిపి మొత్తం 116 కేసులు, మొత్తం 597 మంది, మొత్తం రూపాయలు 11,47,240. దీపావళి పండుగ సందర్భంగా పేకాట స్థావరాలపై నియంత్రించడానికి ప్రత్యేక నిఘా, ప్రత్యేక టీం, కంట్రోల్ రూం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

## లిమోమిన్ పెట్ మండలంలోని

## వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్న దీపావళి

**అక్షరవిజేత, మోమిన్పేట్**



మోమిన్ పేట మండలంలోని గ్రామాలలో దీపావళి పర్వదినాన్ని ప్రజలుఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం గ్రామాలలో జాతి,కుల,మతా వర్గ భేదాలు లేకుండా జరుపుకునే భారతీయ జాతీయ ఏకైక పండుగ దీపావళి.గ్రామాలలో ఇంటిలో విద్యుత్కాం తులతో, దీపాల వెలుగులతో, లక్ష్మీదేవికి పూజలు,నోముల శుభకార్యాలు టపాసులతో ఘనంగా ౹పుకు న్నారు.చీకటినిప్రాల్లదోలుతూ వెలుగులునింపేదీపవళి, విజయానికిప్రతీకగా దీపావళి పండుగ ఘనంగా జరుపుకు న్నారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రాజీవ్ రహదారి పై సురభి కాలేజీ దగ్గర్లో సుమారు ఉదయం మూడు గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందినట్లు గజ్వేల్ సిఐ సైదా తెలిపారు కథనం మేరకు గజ్వేల్ సిఐ సైదా సంఘటన స్థలానికి చేరుకుని చూడగ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు రెండువైపులా గుర్తుపట్టకుండా ఉండడంతో గజ్వేల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో మార్చురులో భద్రపరచడం జరిగింది-మృతుని వయస్సు 30నుండి 35 సంవత్సరాలు - వైలెట్ కలర్ టీ షర్టు,కుడి చేతి పై టాటో , జేలంధర్ - లైట్ బ్లూ కలర్ లుంగీ కట్టుకొని ఉన్నాడు పింక్ కలర్ చెద్దరీ పై మృతున్ని ఎవరైనా గుర్తుపట్టినచో 8712667331, 87126 67460, గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా దీపావళి

- ప్రారంభమైన కార్తీక పూజలు
- ధనా 'ధన్.. మోత.! లక్ష్మీ ప్రసన్న కోసం పూజలు
- ఉమ్మడి జిల్లాలో వైభవంగా దీపావళి వేడుకలు.

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**

దీపావళి వెలుగులతో పల్లెలు, పట్టణాలు జిగేల్ మన్నాయి. ఉమ్మడి జిల్లాల్లో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతోచేసిన పూజలతో లక్ష్మీ దేవి మురిసిపోయింది. ప్రతీ ఇంటా వెలుగుల

కాంతులు విరజిమ్మాయి. టపాసులు మోగాయి. పాలు వెల్లువలా ప్రవహించాయి. తీపి రుచులు మైమరిపించాయి. ఈ యేడు టపాసులు, పూజా సామగ్రి ధరల మోత మోగినా వేడుకలు ఆగలేదు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని పట్టణాలతో పాటు గ్రామాల్లో దీపావళి పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. చీకటి వెలుగుల రంగేలి దీపావళిని ఉమ్మడి జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

ఘనంగా కోటి కాంతుల దివ్య దీపావళి.....

కోటి కాంతుల పండగ దివ్య దీపావళి పర్వదిగాన్ని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రతియేటా ఆశ్వయుజ మాసంలో చతుర్ధతి అమావాస్యనాడు జరుపుకునే దీపావళి, వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఉదయం నుంచి ప్రధాన



వీధులన్నీ టపాసుల పేలుళ్లతో మారుమోగాయి. చిన్నారులు, పెద్దలు, యువతీయువకులు టపానులు కాల్చడంలో ఉత్సాహం కనబరిచారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు, ఆడపడుచులు ఇంటి గుమ్మాల వద్ద దీపాలను వెలిగించడంతో నగరంలోని కాలనీలన్నీ శోభాయమానంగా మారాయి. దీపావళి వేడుకల్లో భాగంగా సేమియా, పేనీలు, పిండి పదార్థాలు, స్వీట్లు తయారుచేసి బంధుమిత్రులకు పంచి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ధన లక్ష్మీ

దేవతాభ్యో నమః అంటూ నగరంలో వ్యాపారులు ధనలక్ష్మి పూజలను ఘనంగా నిర్వహించారు. ఇంట్లో లక్ష్మీదేవి విగ్రహాలకు చిత్రపటాలకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యాపార సముదాయాలు ఇళ్ల గుమ్మాలకు మామిడి తోరణాలు అరటి చెట్లు, పలు రకాల పూలు, విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. అమావాస్య రోజున లక్ష్మీదేవి భూలోకంలో సంచరిస్తుంది అని పురాణాలు పేర్కొనడంతో వ్యాపార, వాణిజ్య సంస్థల వారు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచారు. అనంతరం ఉత్తర పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ గుట్ట, వినాయక్ నగర్, గాజుల పేట, కంటేశ్వర్, చంద్ర నగర్, సీతారాం నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మహిళలు సాంప్రదాయంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేసి తోటి మహిళలకు పసుపు, కుంకుమలు అందజేశారు. మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిత్రులకు బంధువులకు మిఠాయిలు పేనీలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మంచాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్, శ్రీలక్ష్మీ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు. వివేకానంద నగర్ కాలనీలో మాధవి ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నగరంలో గోల్ హనుమాన్, సీతారాం నగర్ కాలనీ, బ్రహ్మపురి, కంఠేశ్వర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. శుభ ముహూర్తంతో ప్రారంభించిన వ్యాపారులు తమ వ్యాపారాన్ని దీపావళి పర్వదిన ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది, ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ గురువారం కొత్త పుస్తకాలతో తమ వ్యాపారాన్ని శుభముహూర్తాన ప్రారంభించారు. గత సంవత్సరం జమ ఖర్చులను ప్రారంభించారు. శుభముహూర్తం నాడు మంచి బోని అయితే, సంవత్సరం పొడవునా వ్యాపారం బాగా జరుగుతుందని విశ్వసిస్తూ, వ్యాపారులు తమ వ్యాపారాన్ని స్నేహితులతో బంధువులతో కొనుగోలు చేయించి వ్యాపార లావాదేవీలతో ప్రారంభించారు. పలు ప్రాంతాల్లో శుభముహూర్తం గురువారం ఉండడంతో ఘనంగా పూజలు నిర్వహించారు. టపాకాయలతో దీపకాంతులు టపాసుల మోతలతో దేదీప్యమానంగా దీపావళి పర్వదినం సాగింది. ఉదయం నుంచి ఇండ్లు వ్యాపార కేంద్రాల్లో దీప కాంతులను వెదుల్లుతూ అందంగా తీర్చిదిద్దుకొన్నారు. లక్ష్మీదేవికి ఘనంగా స్వాగతం పలుకుతూ టపాసులు కాల్చారు, సాయంత్రం వ్యాపార సముదాయాల వద్ద దేదీప్యమానంగా కాంతి వెలుగుల మధ్య దీపావళి పూజలు నిర్వహించారు. పటాసులు తారాజువ్వల మోతలతో నగర ప్రజలు దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు.

## జాతీయ సమైక్యతకు పునాదులు వేసింది

# సర్దార్ వల్లభాయ్ పటేల్ - అందెల శ్రీరాముల యాదవ్



◆ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి అందెల

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామంలోని సర్దార్ పటేల్ యువజన సంఘంలి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్, జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీరాములు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు వారి సేవలకు గాను చిరు సత్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్, జాతీయ ఐక్యత కోసం ఎంతగానో పాటుపడిన వారు అని భారత స్వాతంత్ర పోరాటం అనంతరం పటేల్, చొరవతోనే 530 సంస్థానాలు కు పైగా భారత్ లో విలీనమై దేశం ఏకమైందన్నారు. మన తెలంగాణ రాష్ట్రాన్ని నిజాం నిరంకుశ పాలన నుండి విడిపించిన మహనీయుడు పటేల్,ని కొనియాడారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని వారు లేనిదే ప్రజారోగ్యం లేదని కోవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వహించిన తీరు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్ , స్థానిక కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్ , కాంటేకర్ మధుమోహన్ , బోధ యాదగిరి రెడ్డి , జాపాల భావన సుధాకర్ , బిజెపి సీనియర్ నాయకులు తలారి శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు లింగం బిక్షపతి, యువజన సంఘం సీనియర్ సభ్యులు వెంకటాచారి, లింగం నరసింహ, గున్నాల పర్వతాలు, గున్నాల రవి, పొలమౌని సుయోధన, ఎరుకల దశరథ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం!

**అక్షర విజేత ,శివంపేట.**

శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రుల లక్ష్మీ - వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం బగలాముఖీ అమ్మవారికి విశేషమైన హరిద్రార్చన, అభిషేకం, బగలా అష్టోత్తర నామర్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం, మంగళనీరాజనంతో పాటు అమ్మవారికి మహాపూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారికి పసుపు రంగు వస్త్రాలు, హరిత వర్ణ పుష్పాలతో విశేష అలంకరణ చేసి నానావిధ ఫలాలతో నైవేద్యం సమర్పించారు.అమ్మవారికి అమావాస్య మహమంత్ర హావనముఅమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం బగలాముఖీ శక్తిపీఠం ధ్యానమందిర ప్రాంగణంలో బగలాముఖీ మహమంత్ర హావనము నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ చేతులమీదుగా మహమంత్ర హరిద్రాహావనము క్రతువును నిర్వహింపజేసీ, భక్తులకు అమ్మవారి హావనహెూమబస్వంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.

బగలాముఖీ నామస్మరణతో మార్మోగిన



శక్తిపీఠం పరిసరాలు

అమావాస్య పర్వదినం జరిగిన బగలాముఖీ మహమంత్ర హావనములో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శివ్వంపేటలో బగలాముఖీ అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎప్పుడు లేనంతగా శుక్రవారం అమావాస్య సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠం భక్తులతో కిటకిటలాడింది. " ఐం బగలంబాయై నమః " అంటూ అమ్మవారి మూల మంత్రంతో పాటు బగలాముఖీ నామస్మరణతో శక్తిపీఠం పరిసరాలన్నీ మార్మోగిపోయాయి.

మహమంత్ర హావనములో పాల్గొన్న ప్రముఖులు

అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, అమ్మవారి మహమంత్ర హావనములో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త- స్వాతి దంపతులు ట్రస్ట్ సభ్యులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, దాతలు నందకిషోర్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, శక్తిపీఠం అధికార సభ్యులు జిన్నారం పెద్దగౌని సూర్యంకుమార్ గౌడ్, సాంస్కృతిక శాఖ రాష్ట్ర

**అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారికి మహమంత్ర హావనము!!**
**అమ్మవారి భక్తులకు అన్నదానం నిర్వహించిన బోడ అశోక్ కుమార్, దడువాయి అశోక్ కుటుంబ సభ్యులు.!!!**

డైరెక్టర్ మామిడి హరికృష్ణ దంపతులు, వంజరి కొండల్, గ్రామకమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, బాసంపల్లి పోచగౌడ్, ముద్దగల్ల రాజు, రాజీపేట కిషన్, బ్రహ్మచారి, పిల్లుట్ల డాక్టర్ సంద్ర సుదర్శన్, మసాయిపేట శివ్వయ్య, తదితరులు పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించిన దడువాయి అశోక్ కుటుంబసభ్యులు అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి దర్శన భాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి ఉప్పల్ నివాసి బోడ అశోక్ కుమార్ - సులోచన, శివ్వంపేటకు చెందిన దడువాయి అశోక్- తులసమ్మ దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదానం నిర్వహించడం జరిగినది. అన్నదానం నిర్వహించిన దాతలను శక్తిపీఠం ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర శర్మ, స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, పబ్బ మహేష్ గుప్త ఆధ్యాత్మిక వేత్తలు అభినందించారు.

## విద్యార్థిని, విద్యార్థికి, ఉన్నత శ్రేణి విద్యను అందించడమే మన ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**అక్షర విజేత వర్ధన్నపేట**



రాష్ట్రంలోని ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఉన్నతశ్రేణి విద్యను అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. టీ-శాట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉన్నతి శ్రేణి విద్యను అందించాలని ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. భవిష్యత్తులో,నాణ్యమైన డిజిటల్ కంటెంట్ ను ఉన్నత విద్యనభ్యసించే వారికి అందించే విధంగా ఉమ్మడి ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఉన్నత విద్య ప్రసారాలను టీ-శాట్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నారు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డి టీ శాట్ కార్యాలయ సందర్శన చేశారు, ప్రాథమిక, ఇంటర్ విద్య, పోటీ పరీక్షలకు, ఉపయోగపడే విధానాన్ని టీ-శాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి వివరించారు యువత భవితే మన ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం అన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**అక్షర విజేత జుక్కల్ నిజాంసాగర్**



కామారెడ్డి జిల్లా శుక్రవారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కలిశారు మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్స్ పై సబ్సిడీ ఇవ్వాలని మంత్రి కోరారు.వరి మరియు సోయా కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా సోయా ఎకరానికి 8 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ ఉన్నారు. పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి హాజరవ్వాలని మంత్రి కోరారు.

## పండ్ల బండ్లు తగలబెట్టిన ఘటనపై ఏసీపీకి ఎంపీజే ప్రతినిధుల ఫిర్యాదు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నగరంలోని శివాజీ నగర్ ప్రాంతంలో రెండు రోజుల క్రితం పండ్ల వ్యాపారుల బండ్లను తగల బెట్టిన ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మువ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ప్రతినిధులు శుక్రవారం నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) వెంకట్ రాజశేఖర్‌ను కలిసి ఫిర్యాదు చేసారు. పండ్ల వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయారని, ఈ ఘటనతో ప్రజల్లో భయాందోళనలు, అభద్రతా భావం నెలకొందని ఎంపీజే నిజామాబాద్ అధ్యక్షుడు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు. సమాజంలో శాంతి-భద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రాజశేఖర్ మాట్లాడుతూ, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహాసభ జిల్లా అధ్యక్షుడు కేస్పల్లి రవి, దళిత నాయకులు, ఎంపీజే నాయకులు షేక్ హుస్సేన్, సజ్జద్, వ్యాపారులు పాల్గొన్నారు.

## దశాబ్దాలుగా ప్రజాసేవ - ప్రచారానికి ఇష్టపడని మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం**

పావలా ఖర్చు పెట్టి రూపాయి ప్రచారం చేసుకునే నేతలు.ఆస్పత్రి, రోగులకు అవసరమైన ఆధునిక యంత్రాలను అందించిన కె ఎల్ ఆర్ ట్రస్టుగత ప్రభుత్వంలో వైద్య సిబ్బంది, సదుపాయాలు లేక అల్లాడిన పేదాస్పత్రి కేఎల్ఆర్, రాకతో పెద్దాస్పత్రిగా మారిన మహేశ్వరం సిహెచ్ సి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహేశ్వరం పట్టణంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసింది. పేరుకే తప్పా కనీసం వైద్య సిబ్బంది, రోగులకు అవసరమైన కనీస సౌకర్యాలు లేవు. పేదలు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ నగరానికి వెళ్లాల్సి వచ్చేది మహేశ్వరం, కందుకూరు మండల ప్రజలు.నేడు ఆ పరిస్థితి మారింది. వైద్య సిబ్బంది, రోగులు, అధునాతన వైద్య పరికరాలతో సిహెచ్ శశి కళకళలాడుతూ పేదలకు ఖర్చు తప్పింది. తొలి విడతగా కెఎల్ఆర్ , ట్రస్టు అందించిన సీబీపీ ఆధునిక రక్త పరీక్ష యంత్రంతో... పేదలకు ఉచితంగా వెంటనే రిజల్ట్స్ అందుతున్నాయి.(2 నెలల క్రితం కేఎల్ఆర్, ఆస్పత్రిని సందర్శించి విడతల వారీగా అవసరమైన సౌలతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## కరీంనగర్ బీసీ కమిషన్ సమావేశంలో గందరగోళం



**అక్షరవిజేత,కరీంనగర్:**

కరీంనగర్ లో బీసీ కమిషన్ సమావేశంలో గందరగోళం నెలకొంది బహిరంగ విచారణకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నించడంతో గందరగోళం ఏర్పడింది దీంతో వారిని ఇతర పార్టీల నేతలు అడ్డుకున్నారు బీసీలకు బీఆర్ఎస్ సర్కారు రూ 45 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేపిందని ఆ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరిస్తుండగా పలు బిసి సంఘాల ప్రతినిధులు నిలువరించారు మొత్తం రిజర్వేషన్లు 50% మించకూడదని గతంలో కోర్టులు తీర్పునిచ్చిన నేపథ్యంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ కు ఎలా న్యాయం చేస్తారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు దీనిపై స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఆ తీర్పు తమకు అందలేదని తెలిపారు అడ్వకేట్ జనరల్ న్యాయ నిపుణుల సలహా మేరకే విచారణ నిర్వహిస్తున్నామని వివరించారు.

## రత్నాపూర్ పాఠశాల హారిక అండర్ 14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి ఎంపిక !!

**అక్షర విజేత, శివంపేట.**



శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి హారిక 9వ తరగతి చదువుతుంది. ఎస్ జి ఎఫ్ 20 24 గేమ్స్ లో భాగంగా అండర్ 14 కబడ్డీ టీమ్ లో జిల్లాలో జరిగిన పోటీలో ఈమె గెలుపొందడం జరిగిందని. ఈ అమ్మాయి మెదక్ జిల్లా నుంచి కబడ్డీ పోటీలో రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు సెలెక్ట్ కావడం జరిగిందని రత్నాపూర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**అక్షరవిజేత,కరీంనగర్:**



కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు సమావేశాలు ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు మారణాయుధాలను ధరించి సంచరించకూడదు రోడ్లు ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు జనసంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు పాటలు ప్రసంగాలు రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.